AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 244 | గురువారం 9, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## ఆగస్టు 15 లోపు
# రుణమాఫీ



**అబద్దాల కోరు అరవింద్ ఆర్మూర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**


**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి :**

మాజీ ఎంపీ కవితను బండకేసి కొట్టిన ఆర్మూర్ రైతాంగం,, అబద్దాల కోరు గుండు ధర్మపురి అరవింద్ లు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం రాత్రి జరిగిన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 40 ఏండ్లు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, ఎంపీగా మచ్చలేని నాయకునిగా అహర్నిషాలు రైతాంగనికి బడుగు బలహీన పేద ప్రజల సంక్షేమానికి కృషిచేసిన జీవన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. తమకు మద్దతు తెలపడానికి వచ్చిన కమ్యూనిస్టు సోదరులకు సైతం కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పట్టణ రైతాంగం 2021లో ధర్నా నిర్వహించినప్పుడు తాను వచ్చినట్టు వివిధ గ్రామాల రైతులు అపూర్వ స్వాగతం పలికినట్టు దీంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, పీసీసీ అధ్యక్షునిగా సోనియా గాంధీకి నమ్మకం కల్పించినట్టు తెలిపారు. 2014 లో 100 రోజుల్లో చక్కెర కర్మాగారం చేస్తానని మాజీ ఎంపీ కవిత చెప్పి పదేండ్లు అయిన చక్కెర కర్మాగారం రాలేదని, 2019 లో ఇక్కడి ప్రాంత రైతాంగం వందమంది నామినేషన్ వేసి బండకసి కొట్టినట్లు 2012లో ఓ గుండు అరవిందు ఐదు రోజుల్లో పసుపు బోర్డు అంటూ బాండ్ పేపర్ రాసిచ్చి ఇప్పటికీ రైతాంగాన్ని మోసం చేస్తూనే ఉన్నారని తెలిపారు. మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో నకిలీ జీవన్ రెడ్డిని తరిమికొట్టినట్టు ఈసారి అరవిందును ఓడించాలని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చిన ప్రధాని మోడీకి హర్యానా,, పంజాబ్ రైతన్నల తిప్పి కొట్టిన స్ఫూర్తి ఆర్మూర్ రైతాంగనికి ఉందని, పట్టణ టిఎస్ఆర్టిసి భూమి యందు మల్టీప్లెక్స్ కట్టి న ఒకరు ,ఇతర దేశాలలో వ్యాపారాలు చేసుకునే వారు ఒకరని, ఎర్ర జొన్న ,మొక్క జొన్న వరి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, 5 బోనస్ ఇసామని, 69 లక్షల రైతులకు రైతుబంధు వేసినట్టు తెలిపారు పట్టణ సిద్దుల గుట్ట సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని,, దేశంలోనే ఆదర్శ గ్రామమైన అంకాపూర్ తో పాటు జిల్లా ప్రజలు 2014 లో బిఆర్ఎస్, 2019 లో బిజెపి ఇద్దరినీ చూసినట్లు ఒక అవకాశం టీ జీవన్ రెడ్డికి ఇవ్వాలని,, ఎన్నికల కోడ్ తర్వాత మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి,, విలీన గ్రామాల సమస్యలు తీర్చడానికి 16 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



## మరోసారి మోదీ వస్తే... అదానీ, అంబానీలను కోటీశ్వరులను చేస్తారు..

వార్త 2లో



## కాంగ్రెస్ బీసీ ద్రోహి : అమిత్ షా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు బీసీ ద్రోహులని, వెనుకబడిన వర్గాలకు ఆ పార్టీలు వ్యతిరేకమని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలోని లఖింపూర్ ఖేరిలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాము ఒక్క దెబ్బతో దేశంలో పేదరికాన్ని తొలగిస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారని ఎద్దేవా చేశారు. మీ ట్రాక్ రికార్డు చూస్తే మీ నానమ్మ దేశంలో ఒక్క దెబ్బతో ఎమర్జెన్సీ విధించారని, మీ తండ్రి ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించారని గుర్తు చేశారు. యూపీలో కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ మిత్రపక్షం ఎస్పీ బీసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.

## తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చా



- కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయం
- రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం
- ప్రధాని మోదీ

వార్త 2లో



## తెర్రరిస్టు సంస్థలకు మాతృ సంస్థ కాంగ్రెస్.. ఎంపీ అరవింద్

సంఘ విద్రోహ శక్తులు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం చూస్తుంట ఎన్నికల్లో టెర్రరిస్టులతో పోటీ చేస్తున్నట్లే అనిపిస్తుందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.

వార్త 2లో



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగు లో చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కిసాన్ మోర్చా సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడు తూ.. రైతులెవరు అధైర్య పడవద్దన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని పేర్కొన్నారు. అలాగే పంద్రాగస్టు లోపు రుణ మాఫీ చేస్తామని చెప్పారు.



వార్త 2లో

## కేసీఆర్‌ను శ్రీకృష్ణ జన్మస్థలానికి పంపడం ఖాయం: రఘునందన్

## వచ్చే పదేళ్లు
# రేవంతే సీఎం..



**జూన్ 5కి వారంతా కాంగ్రెస్‌లోకి..**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మీట్ ది ప్రెస్‌లో కోమ టిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.



## దమ్ముంటే నిరూపించు

- క్రిశాంక్ పెట్టింది ఒరిజినల్ నోటీస్
- నీవు పోస్ట్ చేసింది ఫేక్
- నిపుణుల ముందు పెడదాం రా
- రేవంత్ కు సవాల్ విసిరిన కేటీఆర్
- క్రిశాంక్‌తో జైలులో కేటీఆర్ ములాఖత్

వార్త 2లో



## రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

వార్త 2లో



వార్త 2లో

## బీఆర్ఎస్‌కు 12 ఎంపీ సీట్లు గెలిపిస్తే.. గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్లడం పక్కా : కేటీఆర్

నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానంతో పాటు 12 ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వండి.. ఆరు నెలల్లోనే కేసీఆర్ తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు.. గుంపు మేస్త్రీ ఇంటికి పోయే పరిస్థితి వస్తుంది అని బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.

# మరోసారి మోదీ వస్తే... అదానీ, అంబానీలను కోటీశ్వరులను చేస్తారు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విరుచుకుపడ్డారు. 25 లక్షల మందిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వాళ్ళను పైకి తీసుకువచ్చామని మోదీ అంటున్నారని.. అదే నిజం అయితే ఉచిత బియ్యం ఎందుకు ఇస్తున్నట్లు..? అని ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పుకోవడంలో విఫలం అవుతున్నామని చెప్పుకొచ్చారు. మోదీ పదేళ్లలో ఏం చేశారో చెప్పడానికి ఏం లేదన్నారు. మరోసారి మోదీ వస్తే.. అదానీ అంబానీలను కోటీశ్వరులు చేస్తారు తప్ప పేదలకు ఏం చేయరని విమర్శించారు. రాహుల్ గాంధీ కుల గణన చేపడతామని అంటున్నారని.. ఓబీసీని సపరేట్ చేసింది రాహుల్ గాంధి అని అన్నారు. దేశం సమిష్టిగా ఉండాలి అంటే కాంగ్రెస్ రావాలని అన్నారు. స్వతంత్ర్యం తెచ్చింది మహాత్మా గాంధీ అని.. బీజేపీ మీడి యా పబ్లిసిటీ అసత్య ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకం వేతనం రూ.400 తప్పక చేస్తామని వి.హనుమంతరావు స్పష్టం చేశారు.

# టెర్రరిస్టు సంస్థలకు మాతృ సంస్థ కాంగ్రెస్.. ఎంపీ అరవింద్

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంఘ విద్రోహ శక్తులు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం చూస్తుంట ఎన్నికల్లో టెర్రరిస్టులతో పోటీ చేస్తున్నట్లే అనిపిస్తుందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ఇందుకు ఉదాహరణగా కనిపిస్తుందన్నారు. పిఎఫ్ఐ, సిమీ, సున్ని ఆర్గనైజేషన్లకు కాంగ్రెస్ మాతృ సంస్థలా మారిందని ధ్వజమెత్తారు. 2001ఒక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్గనైజేషన్ ను 2029 వరకు రద్దు చేసిందన్నారు. దేశ విదేశాల్లో ఉన్న టెర్రరిస్టు ఆర్గనైజేషన్లు కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నాయన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ కేంద్రం బ్యాన్ చేసిన ప్రమాదకర సంఘాలు, సంస్థలు కాంగ్రెస్ కు మద్దతివ్వడం ఏమిటని ప్రశ్నించాలి. సున్ని ఆర్గనైజేషన్ దేశానికి ఎలాంటి సంబంధం లేకుండా కాంగ్రెస్ కు మద్దతు తెలపడం ఏమిటన్నారు. స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ పై 17 టెర్రరిస్టు కేసులున్నాయన్నారు. కేంద్రం గతంలోనే ఈ సంస్థను రద్దు చేసింది. ఇలాంటి సంస్థలు కాంగ్రెస్ కు మద్దతిస్తూ, నిధులు సమకూరుస్తున్నాయని ఆరోపించారు.

# దమ్ముంటే నిరూపించు

క్రిశాంక్ పెట్టింది ఒరిజినల్ నోటీస్

నీవు పోస్ట్ చేసిందే ఫేక్

నిపుణుల ముందు పెడదాం రా

రేవంత్ కు సవాల్ విసిరిన కేటీఆర్

క్రిశాంక్ తో జైలులో కేటీఆర్ నేడు ములాఖత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నీకు నిజంగా దమ్ముంటే నువ్వు ముందుకురా.. నువ్వు పెట్టిన సర్క్యులర్, క్రిశాంక్ పెట్టిన సర్క్యులర్ నిపుణుల ముందు పెట్టి, ఏది ఒరిజినల్.. ఏది ఫోర్జరి.. ఏది డూప్లికేట్ అనేది తేలుద్దాం అని కేటీఆర్ సవాల్ చేశారు. ఆ తర్వాత ఎవరు చంచల్ గూడ జైలులో కూర్చోవాలో కూడా తేలుద్దాం. ఇకనైనా బుద్ధి, సిగ్గు తెచ్చుకొని వెంటనే క్రిశాంక్ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

**రేవంత్ క్షమాపణ చెప్పాల్సిందే ..**

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చంచల్గూడ జైల్లో ములాఖత్ అయ్యా రు. మన్నె క్రిశాంక్ను కలిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. క్రిశాంక్ పోస్టు చేసిన సర్క్యులర్ తప్పా..? అని ప్రశ్నించారు. చేయని తప్పుకు క్రిశాంక్ను జైల్లో వేశారు. రేవంత్ సర్కార్ చేసిన వెధవ పనికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్రిశాంక్పై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి.. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చా

కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్లో ఖాయం

రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

ప్రధాని మోదీ

**కరీంనగర్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చానని ప్రధాని మోదీ తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. మూడో దశ ఎన్నికల్లో ఇండియా కూటమి మూడో ఫ్యూజ్ పోయిందన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. మిగిలిన 4 విడతల్లోనూ బీజేపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను.. గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారన్నారు. కరీంనగర్లో బండి సంజయ్ విజయం ముందే ఖరారైందన్నారు. కరీంనగర్లో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ బరిలోకి దింపిందన్నారు. ఉదయం10 గంటలకు ఇంత పెద్ద సభ గుజరాత్లో కూడా సాధ్యం కాదని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్లో ఖాయమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభావం కరీంనగర్లో మచ్చుకైనా కనిపించట్లేదన్నారు.

## బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే..

మీ ఓటు వల్లే ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దా. పదేళ్లలో నా పనితీరు మీరు చూశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే.. కాంగ్రెస్, బీఆర్ఎస్కు ఫ్యామిలీ ఫస్ట్. అవి రెండూ ఒక్కటే. ఆ రెండింటినీ అవినీతే కలుపుతోంది. తెలంగాణను కాంగ్రెస్, బీఆర్ఎస్ల నుంచి కాపాడాలి. వ్యవసాయ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం. కుటుంబం వల్ల, కుటుంబం చేత, కుటుంబం కోసం.. నినాదంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయి. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని రెండు పార్టీలు కాలరాశాయి. మాజీ ప్రధాని పీవీని కాంగ్రెస్ పార్టీ అవమానించింది. పీవీ పార్థివదేహాన్ని కాంగ్రెస్ తన ఆఫీస్లోకి కూడా అనుమతించలేదు. పీవీకి మా ప్రభుత్వం భారతరత్న ప్రదానం చేసింది. పీవీ కుటుంబంలోని రెండు, మూడు తరాలతో సుదీర్ఘంగా మాట్లాడా. పీవీ గొప్పతనాన్ని తెలుసుకున్నా.

# బీఆర్ఎస్కు 12 ఎంపీ సీట్లు గెలిపిస్తే.. గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్లడం పక్కా : కేటీఆర్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

నాగర్కర్నూల్ ఎంపీ స్థానంతో పాటు 12 ఎంపీ సీట్లు గెలిపించి ఇవ్వండి.. ఆరు నెలల్లోనే కేసీఆర్ తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు.. గుంపు మేస్త్రీ ఇంటికి పోయే పరిస్థితి వస్తుంది అని బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని నాగర్కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు మద్దతుగా ప్రసంగించారు.ఐదు నెలల కిందట కల్వకుర్తి, ఆమన్గల్కు వచ్చాను. ఇట్లనే లొల్లి పెట్టారు. జైపాల్ యాదవ్ గెలిచిండు అనుకున్నా.. కానీ ఏదో మోసం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిడితే మోసపోయారు. రెండు లక్షల రుణమాఫీ, బస్సు ఫ్రీ, బంగారం ఫ్రీ, రూ. 2500 ఇస్తా.. నేను నల్లబమల్ల బిడ్డను.. పాలమూరు బిడ్డను అని చెప్పి మోసం చేశారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ లూటీ మొదలైంది**

కల్వకుర్తి శివారులో కాంగ్రెస్ ఎమ్మెల్యే.. ఐదు గ్యారెంటీలు అమలు చేశామని హోర్డింగ్ పెట్టారు. మరి రుణమాఫీ అయిందా..? రైతు భరోసా వచ్చిందా..? రూ.15 వేలు వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా..? ఆడబిడ్డలకు రూ. 2500 వచ్చాయా..? స్కూటీలు వచ్చాయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ లూటీ మొదలైంది. మోచేతికి బెల్లం పెట్టి ఓట్లు వేయించుకున్నాక పట్టించుకోవడం లేదు. సిగ్గు లేకుండా రేవంత్ మాట్లాడుతున్నాడు. ఐదు గ్యారెంటీలు అమలు చేశానని బొంకుడే కాకుండా కొత్త మంత్రం మొదలుపెట్టిండు. లంకె బిందెలు ఉన్నాయని వచ్చా.. కానీ ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని అంటున్నాడు. లంకె బిందెల కోసం దొంగలు తిరుగుతారు. రోత మాటలు మాట్లాడుతున్నాడు. ఒక్కొక్క మాట మాట్లాడుతంటే ఇలాంటి వ్యక్తి మన సీఎం అయ్యాడా అని ఆశ్చర్యమేస్తోంది. పేగులు మెడలో వేసుకుంటా అంటున్నాడు. ఆయన ముఖ్యమంత్రా..? బోటి కొట్టేటోడా..? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**ప్రభుత్వాన్ని నడుపుడు అంటే పాన్ డబ్బా నడిపినంతా ఈజీ కాదు..**

రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్.. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి అని మాట్లాడారు. మరి కల్వకుర్తిలో రియల్ ఎస్టేట్ ఎందుకు పెరగలేదు. ప్రభుత్వాన్ని నడుపుడు అంటే పాన్ డబ్బా నడిపినంతా ఈజీ కాదు. నోటికొచ్చినట్టు, ఇష్టమొచ్చినట్టు బూతులు మాట్లాడం కాదు. పరిపాలన అంటే దమ్ముండాలి. దక్షత ఉండాలి. అది ఉన్న నాయకుడు కేసీఆర్ కాబట్టి రియల్ ఎస్టేట్ పెరిగింది. భూముల ధరలు పెరిగాయి. పరిశ్రమలు వచ్చాయి. నీళ్లు వచ్చాయి. కళ్ల నుంచి కన్నీళ్లు రాలేదు. వాడేదో ఇస్తామనేసరికి ఆశపడ్డాం.. ఆగమైపోయాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కేసీఆర్ను శ్రీకృష్ణ జన్మస్థలానికి పంపడం ఖాయం:

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పిం చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రఘునందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు. "దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లుణ్ని కొట్టలేదా కేసీఆర్" అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్తో కేసీఆర్కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు.కేసీఆర్కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుఃకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఆరు. కేసీఆర్కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. "రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం... మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం" అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# రఘువీర్ రెడ్డినిభారీ మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్ ప్రచారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో బుధవారం డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పార్టీ నాయకులు, శ్రేణులు బిఎల్ఆర్ బ్రదర్స్ విస్తృత ప్రచారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలంలోని కొత్త సామ్యా తండా, శ్రీనివాస్ నగర్, ఐలాపురం గ్రామాల్లో ప్రచారం చేసి మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్రెడ్డిని గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు,శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారు

ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మూడవసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడీ ఓడిపోతేనే దేశానికి రక్ష ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచుకున్నారని బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని, దేశ పరిరక్షణ కోసం బిజెపి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మూడు విడతల పోలింగ్లో బిజెపికి సీటు తగ్గుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని చెప్పారు. బిజెపి ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ఇండియా కూటమి



అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాలన్నారు. ఈనెల 11న అన్ని మండల కేంద్రాలలో రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహి%శీ%చాలని కోరారు. 19న సుందరయ్య వర్ధంతి ఉందని దానిని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, గాదె పద్మ, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, ఎండి అంజద్, పాదూరీ శశిధర్రెడ్డి, నాయకులు ఉర్మిల, పిల్లుట్ల సైదులు, రొండి శ్రీనివాస్, పి.గోవర్ధన, సత్యనారాయణ రావు, పాల్వాయి రాంరెడ్డి పాల్గొన్నారు.



# అకాలవర్షంతో తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి..సిపియం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



అకాల వర్షం మూలంగా తడిసిన దాన్యం కొనుగోలు చేయాలని సిపియం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహ్మ చారి,రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయ భాస్కర్ ప్రభుత్వ అదికారులను డిమాండ్ చేశారు. వేల్లంకి,ఇస్కిళ్ళ గ్రామాల్లో సిపియం ఆద్వర్యంలో ఐకేపి కేంద్రాల్లో పరిశీలన చేసి అనంతరం మాట్లాడుతూ ఐకేపి కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం కాకవడంతో రోజుల తరబడి పడిగాపుల కాస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రైస్ మిల్లులు టార్గేట్ అయిపోయిందనే సాకుతో దాన్యం కొనుగోలును సంబందిత అదికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వాతావరణంలో మార్పుల మూలంగా అకాల వర్షాలతో దాన్యం తడవడంతో కొనుగోలును నిరాకరిస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టపడిన రైతుకు అప్పులే మిగులుతున్నాయన్నారు.తడిసిన దాన్యాన్ని ఎలాంటి శరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు మేడబోయిన శ్రీనివాస్, యంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ నర్సింహ్మ,మాజి యంపిటిసి బర్ల బాబురావు,అనూగ్రారెడ్డి,వల్లమల్ల రమేష్,ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాది హామి పథకం రక్షణకై పోరాడిన సిపియం అభ్యర్థిని గెలిపించండి

వ్య.కా.స జిల్లా నాయకులు జల్లెల పెంటయ్య

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కమ్యునిస్టుల పోరాట ఫలితంగా సాధించిన ఉపాది హామి పథకాన్ని రక్షాంచాలని నిత్య పోరాటాలు చేసే సిపియం అభ్యర్థిని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య ,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు.దుబ్బాక గ్రామంలో సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ గెలుపు కోసం ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రతీ రోజు ధరలు పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ ప్రభుత్వాలు కాలమెల్ల దీస్తున్నాయి.ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి డబ్బలు పంచి ప్రజలను వంచించి మోసం చేస్తున్నారు. అలాంటి వారిని నమ్మకుండా ప్రజల కోసం పోరాటం చేసే సిపియం అభ్యర్థి జహాంగిర్ ను గెలిపించాలని కోరారు.రామన్నపేట ప్రాంతంలో గ్రామాల్లో సమస్యల కోసం అనేక పోరాటాలు చేశాడన్నారు.ఓటు అనే ఆయుధంతో ప్రశ్నించే గొంతు జహాంగిర్ ను పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు కందుల హనుమంతు,నీల అయిలయ్య,మేడి గణేష్,గొరిగె సోములు,గుండాల భిక్షం,గట్టు నర్సింహ్మ,గుండాల సుందర్,పైళ్ళ పాపయ్య,గట్టు పరమేష్,శ్రీశైలం,అనీల్,నరేష్ పాల్గొన్నారు.



# మల్కాజ్గిరి ప్రజల సంక్షేమ అభివృద్ధే ధ్యేయమని పనిచేసే ఈటెలను గెలిపించండి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వివిధ కాలనీలలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాదయాత్ర చేస్తూ మెరుగైన పాలన కోసం మనందరి బాధ్యతగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఇది దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికలలో ప్రజలందరూ ఓటింగ్ లో పాల్గొనాలని సూచించిన



అనంతరం ప్రజలు స్వచ్ఛందంగా నరేంద్ర మోడీని బలపరచడానికైనా బిజెపి పార్టీకి ఓటు వేస్తామని ముందుకొస్తున్నారని తెలిపారు. చిత్ర సీమ కాలనీ.జడ్జెస్ కాలనీ. శుభోదయ కాలనీ. విజయశ్రీ కాలనీ. వివేకానంద నగర్.ఈ కార్యక్రమంలో



ఆయా కాలనీవాసులు బిజెపి నాయకులు కళ్ళెం రవీందర్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, జయ తేజ, విజయ్ కుమార్, రాము, సిద్ధు, బాలాజీ, రమేష్ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులు బాధపడొద్దు



**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

నంగనూర్ మండలం రాజగోపాల్ పేట్ గ్రామం లో అకాల వర్షానికి పెద్ద మొత్తంలో వడ్లు తడిసి నష్టపోయిన రైతుల ను ఓదార్చి రైతుల సమక్షంలో సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ, కలెక్టర్ తో మాట్లాడి నష్టం జరిగిన రైతులకు వెంటనే ఆదుకోవాల్సిందిగా కోరారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పందించి తాగు చర్యలు తీసుకొంటామని. నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం తో మాట్లాడి ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లొ టీపీసీసీ సెక్రటరీ దేవులపల్లి యాదగిరి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క సతీష్. మండల అధ్యక్షులు తప్పట శంకర్. తదితర కాంగ్రెస్ నాయకులు. పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్బీనగర్ పరిధి లో ని మనసురాబాద్ డివిజన్ ఎంఈ రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో దిల్సుఖ్నగర్ చెందినటువంటి బిజెపి సీనియర్ నాయకుడు భారతరాజు శంకర్ ఆధ్వర్యంలో పలువురు నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు భవిష్యత్తులో తిరిగి అధికారంకు వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు .మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి జెక్కిడి మల్లారెడ్డి రఘువీరారెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి.. నిమ్మల నవీన్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి అధికారంలోకి రాగానే ఆ హామీ అమలును విస్మరించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి అన్నారు.బుధవారం మాడుగుల పల్లి మండలంలోని ఇసుక బావి గూడెం గ్రామంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన బిఆర్ఎస్ కు ప్రజలు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.బిఆర్ఎస్



అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ మోసాలను,బిజెపి కుట్రలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్: మోదీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్ అని ప్రధాని మోడీ కొనియాడారు. వరంగల్ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'నాలుగో విడతలో కాంగ్రెస్ గెలిచే సీట్లను చూడాలంటే భూతద్దం సరిపోదు, మైక్రోస్కోప్ కావాల్సిందే. కాంగ్రెస్ అబద్ధాలు ఎలా ఉంటాయో, తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, దాన్ని ఆగస్ట్ 15కు మార్చారు. ఇది మాట తప్పడం కాదా?. తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు' అని ఆరోపించారు. రిజర్వేజన్లపై ప్రధాని మోడీ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బుధవారం వేములవాడలో బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించిన రిజర్వేషన్లకు గండికొట్టి కాంగ్రెస్ తన ఓటు బ్యాంక్ అయిన ముస్లింలకు ఇవ్వాలనుకుంటోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ చిన్నచూపేనని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ చేస్తోన్న రాజకీయాలతో ఓబీసీలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతోందని మండిపడ్డారు. మన దేశంలో ఎంతో సమర్థత ఉన్నా ఇన్నేళ్లు కాంగ్రెస్ ఆ సామర్థ్యాన్ని నాశనం చేసి సమస్యల వలయంగా మార్చిందని నిప్పులు చెరిగారు. మూడో దశ పోలింగ్ తర్వాత కాంగ్రెస్, ఇండియా కూటమి ఫ్యూజ్ ఎగిరిపోయిందని సెటైర్ వేశారు. దేశ అభివృద్ధికి అటంకంగా మారిన కాంగ్రెస్కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చారు..

# మోడీ ఒడిపోతేనే దేశానికి రక్షణ

## బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు

## రఘువీర్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలి

## జూలకంటి రంగారెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మూడవసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడీ ఒడిపోతేనే దేశానికి రక్ష ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచుకున్నారని బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని దేశ పరిరక్షణ కోసం బిజెపి మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మూడు విడుతల పోలింగ్లో బిజెపికి సీటు తగ్గుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని చెప్పారు.



బిజెపి ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే అవకాశం ఉందని అన్నారు దేశంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోండి శ్రీనివాస్ , పుల్లెంల శ్రీకర్ , పాదురి గోవర్ధన, బొంగరాల శ్రీనివాస్ , చారి, మాడుగుల యాదయ్య, సీతారాం రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డికి "దేశం " సంపూర్ణ మద్దతు

**అక్షిత ప్రతినిధి, మిర్యాలగూడ :**

నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు జడ రాములు





యాదవ్ తో పాటు టిడిపి నాయకులతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని కలిసి తమపూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , అభిమానులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్టే...

## పార్లమెంట్ ఎన్నికల్లో బడే భాయ్...

## చోటే భాయ్ లకు తగిన బుద్ధి చెప్పాలి

## కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజారిటీతో గెలిపించాలి

## నల్లమోతు సిద్దార్థ




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**







కాంగ్రెస్ కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్టేనని బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బడే భాయ్ నరేంద్రమోడీ... చోటే భాయ్ రేవంత్ రెడ్డిలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా నల్లమోతు సిద్దార్థ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని పట్టణ ప్రజలను అభ్యర్థించారు. 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆర్నెల్లలో ప్రజా విశ్వాసాన్ని కొల్పోయిందన్నారు. అమలుకు నోచుకోని హామీలను గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రేవంత్ సర్కార్ ఒకటిరెండు హామీలు తప్ప మిగతా హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పైగా ప్రతి హామీకి కొర్రీలను పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనలో సాగుకు స్వర్ణయుగం కొనసాగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వ్యవసాయం దండగా మారిందని అన్నారు. అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పుట్టిన పసిబిడ్డలకు సైతం కరెంట్ కొత్తలంటే తెలియొద్దనే రీతిలో కేసీఆర్ విద్యుత్ కొరత లేకుండా పాలన కొనసాగించారని అన్నారు. రేవంత్ సర్కార్ బీజేపీతో దోస్తీ చేస్తోందన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ సర్కార్ పేదింటి ఆడబిడ్డల పెండ్లి భారం కావొద్దనే ఉద్దేశంతో పకడ్బందీగా అమలు చేసిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ పథకాలు కాంగ్రెస్ హయాంలో నీరుగారి పోయాయని విమర్శించారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి కోసం లక్ష రూపాయలు ఆర్థిక సాయంతో పాటుగా తులం బంగారం ఇస్తామని ప్రజలకు హామీలు గుప్పించి అక్రమంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని నల్లమోతు సిద్దార్థ విమర్శించారు. రైతుభరోసా, రుణమాఫీ, రూ.2,500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని స్థానిక ప్రజలను ప్రశ్నించారు. స్కూటీలు లేవు గాని.. కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైందన్నారు. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడని విమర్శించారు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు.. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేదని అన్నారు.రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే.. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని బాధనిపిస్తోందన్నారు. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు.. సీఎం చేసే పనులా అవి? అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు వేశారని రేవంత్ రెడ్డి అంటాడు...హామీలు అమలు చేయకపోయిన ఓటు వేస్తే ఖచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగగొడుతాడని విమర్శించారు. నమో అంటే నరేంద్రమోడీ కాదు.. నమ్మించి మోసం చేసే వ్యక్తి అంటూ ఆరోపించారు.రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బుల్లెట్ ట్రైన్ అన్నాడు.. ఒక్కటైనా అయ్యిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే.. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు...ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు.. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి అని అడిగారు. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు.. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు.. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు... బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారని నల్లమోతు సిద్దార్థ విమర్శించారు.అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు.. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డిజీల్ ను బరాబర్ రూ.400 చేస్తడు..సిలిండర్ రూ. 1,200 చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు..మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది..మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్ ?ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ.30 లక్షల కోట్లు వసూలు చేసిండు...34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు..ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు.. మరి టోల్ ఎందుకు వసూల్ చేసినవంటే చెప్పడు అని నల్లమోతు సిద్దార్థ విమర్శించారు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.14.5 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మోడీదేనని విమర్శించారు. పేదలను కొట్టిండు.. పెద్దలకు పెట్టిండు.. కాకులను కొట్టిండు.. గద్దలకు పెట్టిండు..సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం.. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియ్యలే..కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా? కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు.. గుంపు మేస్త్రి ఇంటికి పోతాడని అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పాన్ డబ్బా నడిపినట్లు కాదు రేవంత్ రెడ్డి.. పరిపాలన అంటే మాటలు చెప్పినంత సులభం కాదు..ఒక్కసారి మనం మోసపోతే మన తప్పు.. రెండోసారి కూడా మోసపోతే అది మన తప్పే అవుతుందదని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. కార్యక్రమంలో కొండ్రపోల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొంరపిడత సైదులు, పీఏసీఎస్ డైరెక్టర్ సాయన్న గౌడ్ , సుబ్బారావు, జొన్నలగడ్డ రంగారెడ్డి, షోయబ్, ఎంపీటీసీ వీరా నాయక్, మల్లారెడ్డి, వెంకన్న, సంతోష్, గంగరాజు, సైదులు, నర్సింహారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం...

# భారత్ వెలిగిపోతోందా ? లేదే !




ప్రధాని మోడీ, బిజెపి నాయకులు చెబుతున్నట్లుగా భారతదేశం ఈరోజు మునుపెన్నడూ లేనంతగా వెలిగిపోతున్న మాట నిజమేనా? ప్రపంచ దేశాలకు భారత్ ఒక రోల్ మోడల్‌గా ఉన్నదా? భారత దేశాన్ని అలాంటి ఉన్నత స్థితిలో నిలపడం ద్వారానే మోడీ విశ్వగురు అయ్యారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే, వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలు, వివిధ అంశాలలో తయారు చేసే వివిధ రకాల సూచీలను, ర్యాంకులను పరిశీలించాలి.దేశమంటే మట్టి కాదు మనుషులు అన్న గురజాడ సూక్తి ప్రకారం, ఒక దేశపు సమగ్ర అభివృద్ధి అంటే ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలలో, వారి స్థితిగతుల్లో, వారు అనుభవించే స్వేచ్ఛలో, సామాజిక గణాంకాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో, వారు పొందే సూపరిపాలనలో అభివృద్ధిగా ఉంటుంది.మరి అటువంటి అంశాల్లో మన దేశం పరిస్థితి, మన దేశ ప్రజల పరిస్థితి ఎలా ఉందో ఒక పరిశీలన చేద్దాం.ఇటీవల మన ప్రధాని, మంత్రిగణం నోట్లోంచి తరచుగా వినిపిస్తున్న మాట "భారతదేశం ప్రపంచపు మూడవ అతి పెద్ద ఆర్థిక శక్తి కాబోతోంది".అవును జిడిపి పరంగా 189 దేశాల్లో మనది 3వ స్థానం. కానీ జిడిపి పరంగా తలసరి ఆదాయంలో మన దేశం ఈ 189 దేశాల్లో 140వ స్థానంలో ఉంది. ఇది అత్యంత తీవ్రంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను సూచిస్తోంది. ఈదేశపు బడా కార్పొరేట్లను ప్రపంచ కుబేరులుగానూ, ఈ దేశ పేద, మధ్య తరగతి ప్రజనీకాన్ని కటిక దారిద్ర్యంలోకి నెట్టే విధంగానూ పాలకుల విధానాలున్నాయి అన్నమాట. ఆర్థిక స్వాతంత్ర్యంలో 178 దేశాల్లో 123వ స్థానం, మానవ వనరుల వినియోగ సూచీలో 152 దేశాలకు గాను 115వ స్థానంలో ఉండడం, ఉద్యోగ కల్పనలో 47 దేశాల్లో 42వ స్థానంలోను, ప్రజలపై ఉన్న అప్పుల భారంలో 189 దేశాలకుగాను 82వ స్థానంలోను, కనీస వేతనాల అమలులో 156 దేశాలలో 64వ స్థానంలోను, మరీ ముఖ్యంగా ఆధునిక బానిసత్వ సూచీలో 167 దేశాల్లో నాల్గవ స్థానంలో వుండడంపై విషయాన్నే ధ్రువీకరిస్తున్నాయి.పాలకుల స్వభావం ఆ ప్రభుత్వ ప్రాధమ్యాలలో స్పష్టంగా కనిపిస్తుంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలకుగాను 94వ స్థానంలోనూ, తలసరి ఆరోగ్య వ్యయంలో 190 దేశాలకు గాను 141వ స్థానంలోనూ, ఎడ్యుకేషన్ ఇండెక్స్‌లో 191 దేశాలకు గాను 145వ స్థానంలో ఉండగా మిలిటరీ వ్యయంలో 186 దేశాలకు గాను మూడవ స్థానంలో ఉండడం ఈ పాలకుల విధానాల్లో డొల్లతనాన్ని, సామ్రాజ్యవాద దేశాల ఆయుధ తయారీ కంపెనీలకు లొంగుబాటును, పొరుగు సరిహద్దు దేశాలతో చెడిపోతున్న సత్సంబంధాలను సూచిస్తోంది.పాలకుల విధానాలే ప్రజల జీవన ప్రమాణాలను నిర్ధారిస్తాయి. ప్రపంచ ఆయుష్షు సూచీలో195 దేశాలకు గాను 125 వ స్థానంలో ఉండగా, ప్రపంచ మానవాభివృద్ధి సూచిలో 189 దేశాలకు గాను 131వ స్థానంలో ఉండడం, సాంఘికాభివృద్ధి సూచీలో 128 దేశాలకు గాను 117వ స్థానంలో ఉండడం, గ్లోబల్ యూత్ డెవలప్మెంట్ ఇండెక్స్‌లో 183 దేశాలకు గాను 134వ స్థానంలో ఉండడం, నవజాత శిశుమరణాల్లో 223 దేశాలకుగాను 113వ స్థానంలో ఉండడం, లింగ తారతమ్యంలో 144 దేశాలకు గాను 108వ స్థానంలో ఉండగా, లింగ వివక్షలో 188 దేశాలకు గాను 76వ స్థానంలో ఉండడం, ఇళ్ళు లేని వారి విషయంలో 52 దేశాలకు గాను 8వ స్థానంలో ఉండగా, పట్టణీకరణలో 199 దేశాలకు గాను 161వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్‌లో 56 దేశాలకుగాను 43వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ ఎయిర్ ఇండెక్స్‌లో 92 దేశాలకు గాను 84వ స్థానంలో ఉండడం పాలకుల వినాశకర విధానాలను సూచిస్తోంది. 5జి యుగంలోకి తీసుకెళ్తున్నాము, అందరికీ ఇంటర్నెట్ విస్తరించాము అని బాజాలు కొట్టుకుంటున్న మన దేశంలో, జనాభాలో ఇంటర్నెట్ వాడే వారి శాతం ప్రకారం ప్రపంచంలోగల 228 దేశాల్లో 141వ స్థానం లోనూ, అలాగే ఇంటర్నెట్ స్పీడ్‌లో 149 దేశాలకుగాను 89వ స్థానంలో ఉండడం దయనీయమైన వాస్తవాన్ని తెలియజేస్తోంది.ప్రపంచ సంతోష సూచీలో 156 దేశాలకు గాను 137వ స్థానంలో ఉన్న మన దేశం, ప్రపంచ శాంతి సూచీలో 163 దేశాలకు గాను 139వ స్థానంలో ఉండగా, ఉద్దేశపూర్వక జనహనన కేసుల్లో 219 దేశాలకుగాను రెండవ స్థానంలో ఉండడం, ట్రాఫిక్ ప్రమాదాల వలన జరిగే మరణాల్లో 180 దేశాలకు గాను రెండవ స్థానంలో ఉండడం, ఆత్మహత్యల రేటులో 176 దేశాలకు గాను 19వ స్థానంలో ఉండడం ఆందోళనకరం. "ఎక్కడ పుడితే బావుంటుంది" అనే అంశం మీద 80 దేశాల పౌరులపై చేసిన విశ్లేషణలో మన దేశానికీ 72వ ప్రాధాన్యత లభించింది.ప్రజా శ్రేయస్సు సూచికలో 149 దేశాలకు గాను 101వ స్థానంలో ఉండడం, ప్రజాస్వామ్య సూచికలో 112 దేశాలకు గాను 65వ స్థానంలో ఉండడం, చట్టబద్ధ పాలన సూచీలో 113 దేశాలకు గాను 68వ స్థానంలో ఉండడం, పత్రికా స్వేచ్ఛలో 180 దేశాలకు గాను 148వ స్థానంలో ఉండడం, పాలకుల ఫాసిస్టు పోకడలను, నిరంకుశ విధానాలను ప్రతిబింబిస్తోంది.పై గణాంకాలన్నీ ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు, వరల్డ్ బ్యాంక్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ఎంతో శాస్త్రీయంగా తయారు చేసినవే.వ్యవస్థీకృత సోషల్ మీడియా నెట్‌వర్క్, వాట్సాప్ యూనివర్సిటీ సహాయంతో ఫేక్ పోస్టుల ద్వారా, తమ లోప భూయిష్ట పాలనను అద్భుతమైన పాలనగా చిత్రీకరించు కుంటున్నారు కేంద్ర బిజెపి పాలకులు. తమకి తామే విశ్వగురు, 56 అంగుళాల ఛాతీ వంటి ప్రశంసలు ఇచ్చేసుకుంటున్నారు. దేశం వెలిగిపోతోందని నమ్మబలుకుతూ, ప్రజలకు వాస్తవాలు అర్థం కానివ్వకుండా వారిలో కులమతాల విద్వేషాలు నింపుతున్నారు. వివిధ కీలక అంశాల్లో మన పాలకుల వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని, తప్పుడు ప్రాధాన్యతలను ఎత్తి చూపుతున్నాయి.

## టెస్లాలో కొనసాగుతున్న ఉద్వాసనలు




**న్యూయార్క్ :**

ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మూడు సార్లు ఉద్వాసనలు ప్రకటించిన టెస్లా మరోమారు వేటుకు పూనుకోవడంతో ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గత వారం ఇద్దరు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఇంటికి పంపించారు. రానున్న రోజుల్లో మరింత మంది ఉద్యోగులపై వేటు వేయడానికి కసరత్తు జరుగుతుందని సమాచారం. కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులలో 10 శాతానికంటే ఎక్కువ మందిని తొలగిస్తున్నట్లు ఏప్రిల్ 14న ఎలన్ మస్క్ ప్రకటించారు. ఇందులో రిక్రూట్‌మెంట్, మార్కెటింగ్, సూపర్‌చార్జింగ్ టీమ్‌తో సహా వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారు.

## సెన్సెక్స్ 384 పాయింట్ల పతనం

**ముంబయి :**

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ భారత స్టాక్ మార్కెట్లు ప్రతికూలతలో ముగిశాయి. మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో బిఎస్ఇ సెన్సెక్స్ 382.69 పాయింట్లు కోల్పోయి 73,511.85 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 600 పాయింట్ల మేర కోల్పోయినప్పటికీ చివరి దశలో కొంత పుంజుకున్నాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 141 పాయింట్ల నష్టంతో 22,303 వద్ద నమోదయ్యింది. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, ఇండుస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్ సూచీలు అమ్మకాల ఒత్తిడికి గురి కావడంతో మార్కెట్లు పతనాన్ని చవి చూశాయి.



# ప్రయివేటు పెట్టుబడులు డీలా

## 2022-23లో 36 శాతానికి పతనం

## కోవిడ్ నాటి కనిష్ట స్థాయికి క్షీణత

## నేషనల్ అకౌంట్స్ స్టాటిస్టిక్స్ గణంకాల వెల్లడి

**న్యూఢిల్లీ :**

మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులు దూసుకుపోతున్నాయని.. మరోమారు మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధిని చూపెడుతామని ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో బిజెపి చేస్తున్న విస్తృత ప్రచారానికి వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులు కోవిడ్ నాటి స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. ఆర్థిక సంవత్సరం 2022-23లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రయివేటు పెట్టుబడుల వాటా 36.2 శాతానికి క్షీణించిందని నేషనల్ అకౌంట్స్ స్టాటిస్టిక్స్ గణంకాల్లో తేలింది. ఇంతక్రితం ఏడాది 2021-22లోనూ 36.3 శాతంగా ఉంది. ఏడాదికేడాదితో పోల్చితే 2022-23లో ప్రయివేటు ఫైనాన్సియల్ కార్పొరేషన్స్ పెట్టుబడుల్లోనూ 0.7 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ప్రభుత్వ ఫైనాన్స్‌యేతర లేదా ప్రభుత్వ రంగ కంపెనీల పెట్టుబడుల వాటా 9.4 శాతానికి తగ్గింది. ఇంతక్రితం 2021-22లో పిఎస్‌యుల పెట్టుబడులు 9.5 శాతంతో పోల్చితే స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

ఉత్పత్తి రంగంలో పిఎస్‌యుల పెట్టుబడుల్లో పెరుగుదల చోటు చేసుకుంది. ఈ విభాగంలో పిఎస్‌యుల వాటా వరుసగా 2018-19, 2019-20, 2020-21లో వరుసగా 9.7 శాతం, 10.2 శాతం, 11.6 శాతం చొప్పున పెరిగుతూ వచ్చింది. 2022-23లోనూ రియల్ ఎస్టేట్‌లో ప్రభుత్వ వాటా 13 శాతానికి పెరిగింది. ఇంతక్రితం 2021-22లో 12 శాతంగా ఉంది. 2023-24లోనూ ప్రయివేటు రంగ పెట్టుబడులు 15.3 శాతం క్షీణించాయని ఇటీవల ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకింగ్ సంస్థ ప్రాజెక్ట్స్ టుడే ఓ రిపోర్ట్‌లో తెలిపింది. విదేశీ పెట్టుబడిదారులు కూడా దాదాపు మూడింట ఒక వంతు కొత్త ఖర్చులను తగ్గించారని తెలిపింది. దీని ఫలితంగా 2022-23లో నమోదైన దాదాపు రూ.37 లక్షల కోట్లతో పోలిస్తే కొత్త పెట్టుబడుల ప్రకటనల విలువ దాదాపు 5 శాతం తగ్గింది. తయారీ రంగంలో ప్రయివేటు రంగ పెట్టుబడి ప్రణాళికలలో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. ఇందులో ప్రతిపాదిత వ్యయాలు 2022-23లో రూ.19.85 లక్షల కోట్లతో పోల్చితే.. 2023-24 నాటికి రూ.11.9 లక్షల కోట్లకు పడిపోయాయని 'ది హిందూ' పత్రిక ఓ కథనంలో వెల్లడించింది. 2022-23లో తయారీ రంగంలో కొత్త పెట్టుబడులు దాదాపు 54 శాతం మేర తగ్గాయి. నీటిపారుదల, మైనింగ్‌లో పెట్టుబడులు వరుసగా 48.7 శాతం, 19.25 శాతం చొప్పున క్షీణించాయి. పెట్టుబడుల ద్వారానే కొత్త ఉద్యోగాలు సృష్టించబడుతాయి. దేశంలో ప్రజల ఆదాయాలు తగ్గడంతో సరుకులకు డిమాండ్ పడిపోవడంతో కంపెనీలు తమ విస్తరణ కార్యకలాపాలను తగ్గించుకుంటున్నాయి. దీంతో దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది. ఓ వైపు పెట్టుబడుల్లో పతనం, మరోవైపు నిరుద్యోగం ఎగిసిపడుతోన్నప్పటికీ.. దేశం దూసుకుపోతోందని మోడీ సర్కార్ చేస్తున్న ప్రచారం విమర్శలకు దారి తీస్తోంది.



బిజినెస్..

## లక్నో ప్లాంట్‌లో 9 లక్షల యూనిట్ల తయారీ- టాటా మోటార్స్ వెల్లడి



**లక్నో :**

దేశంలోనే అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన అత్యాధునిక లక్నో ఫెసిలిటీ నుండి 9లక్షల యూనిట్లను తయారు చేసి.. నూతన మైలురాయిని నమోదు చేసినట్లు తెలిపింది. 600 ఎకరాల విస్తీర్ణంలోని ఈ లక్నో ప్లాంట్‌ను 1992లో ఏర్పాటు చేసింది. ఇక్కడ తేలికపాటి, మధ్యతరహా, మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలు, అలాగే ఎలక్ట్రిక్, ఫ్యూయల్ సెల్ ఎలక్ట్రిక్ బస్సులతో సహా అనేక రకాల కార్గో, ప్రయాణీకుల వాణిజ్య వాహనాలను ఉత్పత్తి చేస్తోంది.

## డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,307 కోట్ల లాభాలు

**హైదరాబాద్ :**

ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.1,307 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లోని రూ.959.2 కోట్ల లాభాలతో పోల్చితే 36 శాతం వృద్ధిని సాధించింది. క్రితం క్యూ4లో డాక్టర్ రెడ్డీస్ రెవెన్యూ 12 శాతం పెరిగి రూ.7,083 కోట్లుగా నమోదయ్యింది. అమెరికా, యూరపియన్ మార్కెట్లలో బలమైన అమ్మకాలు మెరుగైన ఫలితాలకు దోహదం చేశాయని ఆ కంపెనీ తెలిపింది. యూరప్‌లో అమ్మకాలు 5 శాతం, యుఎస్‌లో రికార్డ్ స్థాయిలో 29 శాతం చొప్పున పెరిగాయి. మొత్తం ఆర్థిక సంవత్సరం 2023-24లో డాక్టర్ రెడ్డీస్ నికర లాభాలు 23.6 శాతం పెరిగి రూ.5,568 కోట్లుగా చోటు చేసుకున్నాయి. రెవెన్యూ 13.5 శాతం వృద్ధితో రూ.27,916.4 కోట్లుగా నమోదయ్యింది. 2023-24గాను ప్రతీ రూ.5 ఈక్విటీ షేర్‌పై రూ.40 తుది డివిడెండ్‌ను చెల్లించడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

# ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం సదస్సు

**మిర్యాలగూడ, మే 8:-**

ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ కోసం పదేళ్ల కేంద్ర పాలనలో ప్రజా జీవితం దేశ భవిష్యత్తు అనే అంశంపై గురువారం మిర్యాలగూడలోని ఐఎంఏ హాల్లో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు సదస్సు నిర్వహించడం జరుగుతుందని ప్రజాసంఘాల నాయకులు బీసం రామయ్య డాక్టర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ హాజరవుతున్నారని మిర్యాలగూడ ప్రజాసంఘాలు పౌరసంఘాలు, మేధావులు, విద్యావంతులు ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలి





**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి .రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బదవారం సరూర్ నగర్ ప్రియదర్శిని పార్కు నందు అభ్యర్థిచే కలసి పార్క్ నందు పలువురు వాకర్స్ ను కలిసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ ఇట్టి పార్కును అభివృద్ధి చేసిన ఘనత మీకే దక్కుతుంది అని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని. ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి పార్కును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.పార్కు లోపలికి రాగానే ముందు ఒక ఆకర్షణీయమైన నెమలి నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే కూర్చోవడానికి రెండు గజిబులు కూడా నిర్మించడం జరిగింది అని,అలాగే ఓపెన్ జిమ్స్, మూత్రశాలల ఆధునికరణ తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో పక్కన ఉన్న చెరువును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర ,జగన్నాథ్ రెడ్డి,కుమార్, టీంకు, ఆశిష్, రవి,శ్రీధర్ మరియు పలువురు వాకర్స్,మహిళలు పాల్గొన్నారు.

# క్యామ మల్లేశం గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**చేర్యాల,మే 8 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపాలిటీ 5 వ వార్డులో టౌన్ యూత్ సెక్రెటరీ పచ్చిమట్ల సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈసారి మళ్లీ కేసిఆర్ కే ఓటు వేసి గెలిపించుకుందాం అనే స్పందన ప్రజలలో రావడం జరిగిందని,ఆగిన రైతుబంధు మళ్ళీ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని, కరువు పోవాలన్నా, రైతులే రాజులుగా మారాలన్న, కేసీఆర్ మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలాని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివ గారి అంజయ్య, పట్టణ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు ,వార్డ్ యూత్ అధ్యక్షుడు శని గారి రాజు,రాకేష్, నందిని, అంజవ్వ,విజయ,సంధ్య, స్వప్న ,తదితరులు పాల్గొన్నారు.

## బిషప్ ఉడుముల బాలకి ఘనంగా వీడ్కోలు సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట లో బిషప్ హౌస్ నందు మాజీ కతోలిక చర్చి పాలనాధికారి ప్రస్తుత వరంగల్ బిషప్ అయిన ఉడుముల బాలకి వీడ్కోలు సన్మాన సభ జరిగినది.ఈ సభ ప్రస్తుత ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సన్మాన సభలో ఘనంగా సన్మానం చేసినారు.ఖమ్మం జిల్లా చర్చి కి చేసిన సేవలకు గుర్తుగా కృతజ్ఞతగా ఈ యొక్క సన్మానం చేశారు.పలువురు కన్సల్టర్స్ డీన్ లు సిఆర్ఐ వారు ఫాదర్లు సిస్టర్లు బ్రదర్ లు ఉన్నారు వారి సేవలను కొనియాడి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఫాదర్ లు సుధాకర విజయ్ వర ప్రసాదరాజు ఐజాక్ తప్పెట శౌరీ స్లేవప్పా తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవడం దాచుకోవడం తప్ప బిజెపి చేసిన అభివృద్ధి శూన్యం

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి అబ్బాస్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. బుధవారం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ ను గెలిపించాలని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో ఎన్నికల ప్రచార సభ బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య దళితుల మీద దాడులు. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటీకరణ చేస్తూ ప్రజల సొమ్మును దోచుకొని ఆదాని అంబానీల దగ్గర కట్ట పెట్టడం తప్ప దేశంలో బిజెపి ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో ప్రజలకు చెప్పాలని అన్నారు బిజెపి పాలిత ప్రాంతాల్లో దళితులపై దాడులు ఏ విధంగా జరుగుతున్నాయో మనం చూస్తున్నామని ఇకపోతే టిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కుమార్తె లిక్కర్ స్కాంలో చిక్కి మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రం నుంచి తీహార్ జైలుకు వెళ్లిన మహిళగా రికార్డు సూచిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. శ్రమజీల కోసం. కష్టజీవుల కోసం. బడుగు బలహీన వర్గాల కోసం. ఎర్రజెండా పోరాడుతుందని అందుకు పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాంగిర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓట్లకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్వీ రమణ, రాష్ట్ర సీనియర్ నాయకులు గంగసాని రఘుపాల్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్వి రమణ, బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకులు సోమన్న, మండల కమిటీ సభ్యులు మిన్నెలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, బైరకొన్ని బలరాములు, ఎడబోయిన రవీందర్ రెడ్డి , రామాగల్ అశోక్, శాఖ కార్యదర్శులు రాములు, సుధాకర్, అయిలయ్య పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన జనగామ ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల,మే 8 అక్షిత ప్రతినిధి:**

జనగామ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కామ మల్లేశం గెలుపుకై ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చేర్యాల మండలంలోని ఆకునూరు దొమ్మాట చిట్యాల తాడూరు తదితర గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తూ, చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామం తో పాటు ఆయా గ్రామాల్లోని ఐకెపి మరియు పిఎసిఎస్ కొనుగోలు సెంటర్లో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను కలసి వారితో మాట్లాడారు సంబంధిత అధికారులతో మాట్లాడి ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.గత వారం రోజుల పైగా ధాన్యాన్ని అమ్మకానికి తీసుకోని వస్తే అధికారులు కొనుగోళ్లు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు .ధాన్యాన్ని వెంటనే కోనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు .ఎండ వస్తుందని తడిసిన ధాన్యం ఒక రోజులో ఆరిపోతుందని రైతుల వద్ద నుండి ధాన్యాన్ని ఆలస్య చేయకుండా కొనాలని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని తాను అందుబాటులో ఉంటానని రైతులకు భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రజలు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన








**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎన్.హరిబాబు బుధవారం పరిశీలించారు. మండలంలోని చింతపల్లి పోలింగ్ బూత్ 158, 159, కేశ్యతండలోని పోలింగ్ బూత్ 160, హట్య తండా లోని199, కొత్తగూడెంలోని 197,198, లక్ష్మీపురంలోని 196, కిష్టపురంలోని 193, రుద్రారంలోని 194, కొత్తపేటలోని 195 పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఆయా బూత్ లలో కనీస మౌలిక వసతుల కల్పనపై ఆరా తీసి వసతులు కల్పించాలని కోరారు.

# బీజేపీ మళ్ళీ గెలిస్తే ఇక ఎన్నికలు ఉండవ్

**-ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్**

**-అసమానతలు పెరిగిపోతున్నాయి**

**-జస్టిస్ చంద్ర కుమార్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దేశంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఇక ఎన్నికలు ఉండబోవని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అధ్యక్షతన ప్రస్తుత ఎన్నికలు - మన బాధ్యత అను అంశంపై జరిగిన సెమినార్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతులను నాశనం చేయటం ప్రజాస్వామ్యము మరియు రాజ్యాంగ అంశాలను దుర్వినియోగం చేయటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలను నిస్సిగుగా కూల్చిన ఘనత ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వంలో బిజెపి పార్టీకి ఉందన్నారు. పిఎం కేర్స్ లోని అవినీతిని ప్రశ్నించడానికి వీలు లేకుండా సమాచార హక్కు చట్టం నుండి తొలగించారన్నారు. ఇంతవరకు విరాళా రూపంలో వచ్చిన 5416 కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు పెట్టారో కూడా తెలియ చెప్పలేదన్నారు. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అయినా మోడీ మాటలు నమ్మి జనం ఓట్లు వేసిన తర్వాత నట్టేట ముంచారన్నారు. పెద్ద నోట్ల రద్దు, రాఫెల్ కుంభకోణం, కరోనా సమయంలో పడ్డ ఇబ్బందులు, ఉద్దీపనల పేరుతో విడుదల చేసిన తొంబై లక్షల కోట్ల రూపాయలు, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు, పడిపోయిన రూపాయి విలువ, గుర్తుంచుకొని ఓటు వేయాలన్నారు. బిజెపికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో సభలు సెమినార్లు పెట్టుకునే అవకాశం కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపిని ఓడించాలి అంటే మరి ఎవరిని గెలిపించాలని అంశం ముందుకు వస్తుందని నేను ఎవరిని గెలిపించాలో మీకు చెప్పను కానీ మాక్స్ ఫిక్సింగ్ చేసుకునే వాళ్ళని మాత్రం గెలిపించవద్దని ఆయన తెలియజేశారు.

**అసమానతలు పెరిగిపోతున్నాయి**

రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు గతంలో కంటే చాలా పెరిగిపోయాయి అన్నారు. చాలా కొద్దిమంది చేతుల్లో కొన్ని వేల బిలియన్ డాలర్లు నలుగుతున్నాయని, పేదవాళ్లు మాత్రం ఇంకా దారిద్ర రేఖ కు దిగుగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకపక్క నరేంద్ర మోడీ దేశంలో పేదరికం లేదంటూనే 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారని ఇందులో ఏ మాట నమ్మాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. మోడీ దేశ ప్రధానిగా వైఫల్యం చెందటం ఆయన యొక్క కార్పొరేట్ మిత్రుల ఆకాంక్షలను తీర్చడానికి వారిని సంతృప్తి పరచడానికి మాత్రమే కృషి చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతుల ఆత్మహత్యల గురించి మోడీ ఒక్కసారి కూడా ఆలోచించలేదు అన్నారు. రైతు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించారన్నారు. స్వామినాథన్ కమిషన్ ని ఎందుకు అమలు చేయలేదు చెప్పాల్సిన బాధ్యత ప్రధానమంత్రిపై ఉందన్నారు.అవినీతిలో బిజెపి కూరుకుపోయిందని సమాచార హక్కు చట్టాన్ని, లోక్ పాల్ మరియు లోకాయుక్త చట్టాలను, బలహీనపరచిందన్నారు. ఎన్నికల బాండ్ విషయంలో జరిగిన అవినీతి గురించి చెప్పనవసరం లేదన్నారు. ఎలక్ట్రోలార్ బాండ్స్ ద్వారా బిజెపి సింహ భాగం నిధులను సమకూర్చుకుందున్నారు.. భారత్ మాల ప్రాజెక్టులో గతంలో ఒక కిలోమీటర్కు 18.20 కోట్లుగా నిర్ణయిస్తే అది 20050 కోట్లకు చేరిందన్నారు. ఈ లెక్కన చూసుకుంటే 7.5 లక్షల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. మోడీ తన మిత్రుల కోసం రాఫెల్ వ్యవహారాన్ని కూడా అటకెక్కించారన్నారు . యూపీఏ 2 ప్రభుత్వంలో ఒప్పుకున్న ధర కంటే దాదాపు 41% ఎక్కువగా పెట్టి రిలయన్స్ కంపెనీ చేత రాఫెల్ విమానాలను కొనుగోలు చేశారన్నారు. బీజేపీ కి గతంలో వచ్చిన సీట్ల కంటే సగం సీట్లు కూడా ఇప్పుడు ఎన్నికలలో వచ్చే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇలియాస్, ప్రముఖ పిల్లల వైద్యులు వై నాగమణి టిపిటిఎఫ్ నాయకులు ఎస్ విజయ్ యుటిఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు సాదిక్ అహ్మద్ జైనుల్ పాషా దేవి రెడ్డి విజయ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములు అన్యాక్రాంతం కావొద్దు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎండోమెంట్ కమీషనర్ కార్యాలయంలో శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ కమీషనర్ , సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు తో పాటు పలువురు అడిషనల్ కమీషనర్లు, జాయింట్ కమీషనర్లు, అసిస్టెంట్ కమీషనర్లు, ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆదీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఇదివరలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో సందర్శించే భక్తులకు తగు మౌళిక సదుపాయాలు, త్రాగు నీరు, గ్రీన్ మ్యాట్స్ , కార్పెట్స్, భక్తులకు ఎండా ప్రభావం తగలకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. దేవాలయాలకు చెందిన నిధులు దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.



# సొంత ఇల్లు రావాలన్నా బిజెపికి ఓటు వేయాలి

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్



అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం8

మల్కాజ్గిరి నియోజకవర్గం పోచారంలో సద్భావన కాలనీ మరియు అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు వికలాంగుల ద్విచక్ర వాహనం ఎక్కి సమావేశం వరకు బైక్ మీద ప్రయాణించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను మీ కాలనీకి పిలిచినందుకు సంతోషంగా ఉందని ఈ ఎన్నికలకు బిజెపికి మద్దతి ఇవ్వడం చాలా గొప్ప విషయం అని నేను 24 ఏండ్ల నుండి రాజకీయాల్లో ఉద్యమ నాయకుడిగా ఉన్న అప్పటి నుండి నాకు పరిచయం ఉన్న అన్ని సంఘాల నాయకులు అలాగే పంచాయితీ కార్మికులు,ఆశ వర్కర్ల మద్దతు ఉంది అని అన్నారు.ఇంకా మూడు రోజులు ప్రచారానికి గడువు ఉంది కావున అందరు బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చి మరీ సంపూర్ణ మెజారిటీతో బిజెపిని గెలిపించాలని కోరారు పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి జనరల్ సెక్రెటరీ పోచారం అజయ్ నాయక్ అధ్యక్షతన రాజీవ్ గృహకల్ప టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు పలువురు కాలనీవాసులు సుమారుగా 20 మంది ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు వాళ్లను ఈటల రాజేందర్ బిజెపి కండువా కప్పి బిజెపి లోకి ఆహ్వానించారు తదంతరం మేడ్చల్ రూరల్ జిల్లా పీజే వై ఎమ్ ఉపాధ్యక్షులు బలోత్ శివకుమార్ నాయక్ తన నివాసానికి వెళ్లి కాలనీ సమస్యల కోసం అడిగి తెలుసుకున్నారు కుటుంబ సభ్యులు కాలనీవాసులు మంగళ హారతిలు ఇచ్చి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గొంగుల బాలేష్ బిజెపి కార్యకర్తలు నాయకులు మండల మున్సిపల్ శాఖ అధ్యక్షులు కాలనీవాసులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు...

# ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ నగర కమిటీ మద్దతు పై నిర్ణయం ప్రకటిస్తాం

-ఖమ్మం టిడిపి నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



ఖమ్మం ఎంపి స్థానంలో తెలుగుదేశం పార్టీ నగర కమిటీ మద్దతు పై నిర్ణయం త్వరలో ప్రకటిస్తామని ఖమ్మం టిడిపి నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఖమ్మం నగరంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మరియు 60 డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులకు నగర కమిటీ తరఫున ఒక విన్నపము ఖమ్మం నగర కమిటీ బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించలేదు ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనేది త్వరలో నిర్ణయం తీసుకొని అందరికీ తెలియపరుస్తామని అప్పటి వరకు ఏ పార్టీ కార్యక్రమాలలో తెలుగుదేశం కార్యకర్తలు మద్దతుగా పాల్గొనవద్దని ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఖమ్మం నగరం లోని ఓటర్లు చాలా చైతన్యవంతులు అందులో మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సరైన నిర్ణయం తీసుకొని సరైన టైంలో ఎవరికి ఓటు వేయాలి అనేది నిర్ణయిస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ ని గెలిపించాలని బోయిన వేణు ఆధ్వర్యంలో రాయగూడెంలో విస్తృత ప్రచారం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు



తిరుగుతూ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిగా కావాలని మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తీగ రమణయ్య బోయిన గురవయ్య లింగం వీరబాబు బేరు లక్ష్మీనారాయణ లక్క రాముడు కొర్లకుంట నాగేశ్వరావు నంబూరి నరేందర్ కోసూరు రాజబాబు బోయిన సారధి గాలం వీరబాబు లింగం వేణు బోయిన కృష్ణయ్య పందిటి వీరయ్య నాయుడు సురేష్ బోయిన బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలట్ ను వినియోగించుకున్న ఉపాధ్యాయులు

చేర్యాల,మే 8 అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చిర్ర యాదగిరి, సంఘ సేవకులు, ఉపాధ్యాయులు అందె విజయ్ కుమార్ లు జనగామ ఆర్డీవో కార్యాలయం లో తమ ఓటు హక్కును బుధవారం వినియోగించు కున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు, ఏ లాంటి ప్రలోబాలకు లొంగకుండా నీతి నిజాయితీగా తమ ఓటు ను వినియోగించుకోవాలని సూచించారు.




# రాజ్యసభలో నేనున్నా.. లోక్ సభకు నా తమ్ముడిని పంపండి



-ఆయన గెలుపు ఖాయమే..

భారీ మెజారిటీ కోసమే ప్రచారం

-కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి వ్యాఖ్య

-రేణుక అక్కను ఆదరించారు.. నాకూ అవకాశం ఇవ్వండన్న రామసహాయం

-ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డా. పులిపాటి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

నేను రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నా...నా తమ్ముడు రామసహాయం రఘురామిరెడ్డిని లోక్ సభకు పంపించండి.ఆయన పార్లమెంటులో అడుగు పెట్టడం ఖాయమే.మెజారిటీ కోసమే మనందరి తాపత్రయం అని కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. రఘురామిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో మేమిద్దరం జిల్లాను ప్రత్యేకంగా అభివృద్ధి చేసే గొప్ప అవకాశం కలుగుతుందని చెప్పారు. ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ స్థానంలో బిజెపి పోటీ చేయడం శోచనీయమన్నారు. ఆ మతతత్వ పార్టీని అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. తాజా ఎన్నికల్లో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఉద్ఘాటించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డిని సోనియమ్మ ఆచితూచి ఎంపిక చేశారని తెలిపారు. వందలాది ఎకరాలను దానం చేసిన దాతృత్వం ఆ





కుటుంబానికి సొంతమని కొనియాడారు. సురేందర్ రెడ్డి ఎంపీగా ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని ఆయన కుమారుడిగా మన ముందుకు వచ్చిన రఘురాం రెడ్డిని మనందరం ఆదరించి ఢిల్లీ సభకు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి పాలకుడు దేశాన్ని 10 సంవత్సరాలు పరిపాలించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కలియుగం అంటే ఇదేనేమోనని ఎద్దేవా చేశారు. మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకొస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేస్తారని విమర్శించారు. తాజా ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు మన వెంట నడుస్తున్నాయని కాంగ్రెస్ ను గెలిపించుకుంటే జిల్లాను నలుదిక్కులా అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తనను ఆదరిస్తున్న జిల్లా ప్రజలు ఈసారి నా తమ్ముడు రఘురామిరెడ్డి ని గెలిపించి లోక్ సభకు పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

## నామా గెలిస్తే కేంద్రమంత్రి ఎలా అవుతారో..?

ఖమ్మం ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా అవుతారో రాష్ట్ర ప్రజలకు కేసిఆర్ స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. ఈ మాటల వెనుక ఆ రెండు పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య ఒప్పందం ప్రజలకు తెలిసిపోతుందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ శ్రీరాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు. మన భద్రాద్రి రామయ్యను మరిచిన మోడీ కి ఈసారి ఎన్నికల్లో ఆ రాముడే బుద్ధి చెబుతాడని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పాలనలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం ఆకాశాన్ని చూస్తున్నాయని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ 10 ఏళ్ల పాటు ఆ వాగ్దానాన్ని మరిచిపోయారని దుయ్యబట్టారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్టులను ఇంకా మరెన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అదాని అంబానీలకు కట్టబెట్టడం ఒక్కటే మోడీ ముందున్న ఎజెండా అని విమర్శించారు. సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడా మోడీ విచ్చలవిడిగా వాడుకున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశాన్ని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం ఎంపీగా రేణుక అక్కకు చాలా అవకాశాలు ఈ జిల్లా ప్రజలు ఇచ్చారని, ఈసారి ఆ అవకాశాన్ని తనకు ఇవ్వాలని రఘురామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. రేణుక చాలా అగ్రెసివ్ నాయకురాలని ఆమె దగ్గర తాను క్లాసులు తీసుకుంటానని చెబుతూ నవ్వులు పండించారు.

## ఆ టెంపుల్ లో ఆ కుటుంబం పేరిటే తొలి అర్చన..


కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి స్థానికుడు కాదు అని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రఘురామిరెడ్డి తండ్రి గారైన సురేందర్ రెడ్డి పేరిట ప్రతిరోజు తొలి అర్చన జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన స్థానికుడు కాకపోతే ఆ దేవాలయంలో ప్రతిరోజు అర్చన ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆ దేవాలయ వ్యవస్థాపకులు సురేందర్ రెడ్డి అని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి పక్కా లోకల్ అని ఉద్ఘాటించారు. పొంగులేటి శ్రీనన్న ఎంపీగా కొనసాగిన ఐదేళ్లలో 50 ఏళ్ల మన్నన పొందారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని పులిపాటి కొనియాడారు. అలాంటి సౌమ్యత కలిగిన వ్యక్తి రఘురామిరెడ్డిని కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రామ సహాయం కుటుంబం యావత్తు నిరుపేదలకు దానధర్మాలు చేయడంలోనే నిమగ్నమయ్యారని తెలిపారు. ఆస్తులను విద్యాలయాలకు దానం చేసిన గొప్ప దాతృత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రఘురాం రెడ్డికి ఎంపీగా పట్టం కట్టడంలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పులిపాటి నాకు మూడు దశాబ్దాల సహచరుడు..

డాక్టర్ పులిపాటి ప్రసాద్ తనకు మూడు దశాబ్దాల సహచరుడని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నలమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి తాము రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత దక్కకపోయినప్పటికీ పులిపాటి ఖమ్మంలో పులిలా బతికాడని కొనియాడారు. ప్రతి మనిషికీ ఒకే జన్మ ఉంటుందని, ఆ జన్మను సార్ధకం చేసుకోవడంలోనే వారి గొప్పదనం దాగి ఉంటుందని తెలిపారు. పులిపాటి ప్రసాద్ ప్రధానమంత్రితో సైతం అవార్డులను పొందిన ఘన చరిత్రను కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్ప పరిణామని తెలిపారు. రఘురాం రెడ్డి నాన్ లోకల్ అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఆయన పక్కా లోకల్ అని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఇచ్చినట్లే ఎంపీ అభ్యర్థి రామ సహాయానికి కూడా భారీ మెజార్టీని అందించి కాంగ్రెస్ కు, ఆ పార్టీ అధినేత్రి సోనియమ్మకు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ కమ్మజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఇ రామారావు ప్రముఖ న్యాయవాది నిరంజన్ రెడ్డి, జహీర్ అలీ స్వర్ణకుమారి తో పాటు ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు న్యాయవాదులు వ్యాపారులు సుమారు 6 వందల మంది ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఖమ్మం పౌర సమితి ఆహ్వాన కమిటీ సభ్యులు నిర్వహించగా భారీ జన సందోహంతో సభ సక్సెస్ అయినందున డాక్టర్ పులిపాటి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అమెరికాలో బచ్చన్ హంగామా

హీరో అయి పాతికేళ్లు దాటుతున్నా.. ఇప్పటికీ యంగ్ హీరోలతో పోటీ పడుతూనే ఉన్నారు రవితేజ. సీనియర్ హీరోలంతా హీరోయిన్ల కొరతతో బాధ పడుతుంటే.. రవితేజ సరసన మాత్రం యంగ్ హీరోయిన్లు పోటీపడి నటిస్తుంటారు. అందుకే రవితేజ సమ్‌థింగ్ స్పెషల్. ప్రస్తుతం ఆయన నటిస్తున్న సినిమా 'మిస్టర్ బచ్చన్'. 'నామ్‌తో సునాహెూగా' అనేది ఉపశీర్షిక. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. హరీశ్‌శంకర్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ సినిమాని నిర్మిస్తున్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, హైదరాబాద్‌ల్లో ఈ సినిమాకు చెందిన మేజర్ టాకీ పార్ట్ చిత్రీకరణ పూర్తి చేశారు హరీశ్‌శంకర్. ఇక పాటలే బ్యాలెన్స్. అందుకోసమే ఈ వారం చిత్రయూనిట్ అమెరికా వెళ్లనుందని సమాచారం.




# యానిమేషన్‌లో బాహుబలి ప్రపంచం

'బాహుబలి ఫ్రాంచైజీకి నా మనసులో ప్రత్యేకస్థానం ఉంది. ఇప్పుడు 'బాహుబలి క్రౌన్ ఆఫ్ బ్లడ్' పేరుతో యానిమేటెడ్ సిరీస్ రూపొందించి, కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందిస్తున్నాను' అన్నారు ఎస్.ఎస్.రాజమౌళి. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి ఫ్రాంచైజీ'ని కొనసాగిస్తూ యానిమేషన్ వెర్షన్‌లో రూపొందిన సిరీస్ 'బాహుబలి క్రౌన్ ఆఫ్ బ్లడ్'. జీవన్ జె. కాంగ్, నవీన్‌జాన్ దర్శకత్వం వహించారు. ఎస్.ఎస్.రాజమౌళి, శరత్ దేవరాజన్, శోబు యార్లగడ్డ నిర్మాతలు. ఈ సిరీస్ ఈ నెల 17 నుండి డిస్నీ, హాట్‌స్టార్ ఓటీటీలో ప్రసారం కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడారు. 'హాలీవుడ్‌లో ఒక సినిమా హిట్ అయితే ఆ బ్రాండ్ అనేక మీడియమ్స్‌లో ముందుకు వెళుతుంది.'బాహుబలి' నిర్మాణ సమయంలో ఆ ఆలోచన నాకూ వచ్చింది. కానీ సాధ్యం కాలేదు. అయితే.. మనసులో ఆ ఆలోచన అలాగే ఉండిపోయింది. దానికి కార్యరూపమే ఈ 'బాహుబలి క్రౌన్ ఆఫ్ బ్లడ్'. శరత్ దేవరాజ్ ఈ కొనసాగింపును అద్భుతంగా ఆవిష్కరింపజేశారు. పాత్రల ఎమోషన్ చెడకుండా హత్తుకునేలా రూపొందించారు. ఈ సిరీస్ కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది' అని చెప్పారు రాజమౌళి. ఇంకా ఈ సిరీస్ క్రియేటర్, రచయిత, మేకర్ శరత్‌దేవరాజన్‌తోపాటు 'బాహుబలి' పాత్రకు గాత్రదానం చేసిన నటుడు శరద్ కేల్కర్ కూడా మాట్లాడారు.

# బాలయ్యతో మరోసారి?

హీరోహీరోయిన్లు ఒకసారి కలిసి నటిస్తే, మళ్లీ కలిసి చేయడానికి కాస్త సమయం తీసుకుంటారు. వెంటనే మరో సినిమా చేసేయడం నేటిరోజుల్లో అరుదైన విషయం. చిరంజీవి, బాలకృష్ణ హయాంలో విజయశాంతి, రాధ వరుసపెట్టి సినిమాలు చేసేవారు. ఇప్పుడైతే ఆ ట్రెండ్ లేదు. అయితే.. బాలకృష్ణ, కాజల్ ఆ ట్రెండ్‌ని రిపీట్ చేయనున్నారని ఫిల్మ్‌వర్గాల టాక్. 'భగవంత్ కేసరి'తో భారీ విజయాన్ని అందుకున్న ఈ జంట, రానున్న కేఎస్ రవీంద్ర(బాబి) సినిమాలో కూడా కలిసి నటిస్తున్నారనే వార్త సినీ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. ఇందులో ఊర్వశీ రౌతేలా నటిస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించినా.. ఆమెది హీరోయిన్ పాత్ర కాదని, ఆమె పోలీస్‌ఆఫీసర్‌గా నటిస్తున్నదని ఫిల్మ్‌వర్గాలు చెబుతున్నాయి. అందుకని కాజల్ ఇందులో హీరోయిన్ అనుకుంటే మళ్లీ పప్పులో కాలేసినట్టే.. ఇందులో కాజల్ నెగిటీవ్ షేడ్స్ ఉండే పాత్ర చేస్తున్నదట. మరి బాలయ్యకు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు? ఈ ప్రశ్నకు సమాధానం కావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# విశాఖ తీరంలో యాక్షన్

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ డ్రామా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ గూఢచారి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమా తాజా షెడ్యూల్ విశాఖపట్నంలో జరుగుతున్నది. సముద్రం నేపథ్యంలో కొన్ని యాక్షన్ సీన్స్ తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ పాత్ర గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుందని, ఆయన లుక్స్ కూడా వైవిధ్యంగా ఉంటాయని చెబుతున్నారు.



# స్వయంభూ పోరాటాలు

'కార్తికేయ 2'తో పాన్ ఇండియా హిట్ అందుకున్నారు హీరో నిఖిల్. ఆయన నటిస్తున్న మరో పాన్ ఇండియా సినిమా 'స్వయంభూ'. ఇందులో నిఖిల్ యుద్ధవీరుడిగా కనిపించనున్నారు. ఇది నిఖిల్ 20వ చిత్రం కావడం విశేషం. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచార్య దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. కండలు తిరిగిన యోధుడిగా మేకోవర్ అయిన నిఖిల్ స్టిల్స్ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ పాత్రకోసం మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలతోపాటు పలు ఆయుధాలను ఉపయోగించే రీతుల్లో కూడా నిఖిల్ శిక్షణ తీసుకున్నట్టు మేకర్స్ చెబుతున్నారు.

# కథకు ఆ సన్నివేశం అవసరం

బాలీవుడ్ మీడియాలో జాన్వీకపూర్ చర్చనీయాంశమైంది. ఆమె నటిస్తున్న 'మిస్టర్ అడ్ మిసెస్ మహి' సినిమానే ఈ చర్చకు కారణం. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో జాన్వీకపూర్ హౌస్‌వైఫ్‌గా నటిస్తుంటే, భర్తగా విభిన్నమైన పాత్రలో రాజ్‌కుమార్‌రావు కనిపించనున్నారు. భార్యాభర్తల బంధం నేపథ్యంతోపాటు క్రీడా నేపథ్యంలో కూడా ఈ సినిమా సాగుతుందని సమాచారం. అయితే.. కథ డిమాండ్ మేరకు ఇందులో ఓ శృంగార సన్నివేశం తప్పనిసరి అయ్యిందట. దాంతో దర్శకుడు శరన్‌శర్మ ఆ సన్నివేశాన్ని జాన్వీకి వివరిస్తే, ఆమె ససేమిరా అన్నదట. దర్శకుడు నచ్చజెప్పడంతో జాన్వీకి తప్పలేదట. దీనిపై ముంబయ్ మీడియాలో రకరకాలుగా కథనాలు ప్రసారమయ్యాయి. వీటిపై జాన్వీ స్పందిస్తూ 'కథకు ఆ సన్నివేశం అవసరం. రోల్ డిమాండ్ మేరకే నటించాను. ఎక్కడా అసభ్యత లేకుండా కళాత్మకంగా శరన్‌శర్మ ఆ సన్నివేశాన్ని తీర్చిదిద్దారు. భార్యాభర్తల ప్రేమ మాత్రమే అందులో కనిపిస్తుంది.



# మండలంలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం

**తాడ్వాయి,అక్షిత ప్రతినిధి**

మండలం లో జోరుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవిత గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.మండల కేంద్రంలో నర్సింగ్ పూర్, ఇందిరానగర్ తాడ్వాయి లింగాల గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింగరావు ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి మలోత్ కవిత గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం



నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చింది అని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. వరికి బొనస్ 500 ఇస్తామని రైతు భరోసా 15000 ఇస్తామని రుణమాఫీ చేస్తామని మహిళలకు 2500 ఇస్తామని ఇంకా విద్యార్థినులకు స్కూటర్లు ఇస్తామని ఇంకా అనేక మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ పార్టీ నీ ఓడించి రైతు పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఊకె జగన్ చెన్నూర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించండి





## బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం భాగ్యలక్ష్మి

## భువనగిరి పార్లమెంటు ఓ బిసి మహిళా మోర్చా ఇన్ చార్జి

**మునుగోడు, అక్షిత ప్రతినిధి :**

దశాబ్దా కాలముగా నరేంద్ర మోడీ భారతదేశానికి వన్నె తెచ్చినారని ఓబిసి సమాజానికి గ్లోబైలేజేషన్ నేతగా అందరి సారికారతకు కృషి చేసినారని మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ఘనత నరేంద్రమోడీ అన్నారు.డా.భూర నర్సన్న ఉద్యమనేత గతం ప్రతి పాక్షములో ఉండి భువనగిరి అనేక రకమైన డెవలప్ మెంట్ చేసినారని నిమ్మ్.పాస్ పోర్టు కేంద్రం భువనగిరి పార్లమెంటు కు అభివృద్ధి కి పని చేసినా రాని గుర్తు చేసి న్నారు.ముద్రరుణాలు లక్ష నుండి పది లక్షల రూపాయల రుణాలను ఇచ్చిన ఘనత మోడీ ది అన్నారు.మునుగోడు ప్రజలందరూ బూర నర్సయ్య ను గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు ముచ్చపోతుల స్రవంతి,గోపగోని సంధ్యా రాణి,తిరుందాసు , నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు , బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు , బిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్ , సీనియర్ నాయకులు కంభంపాటి నర్సంహ్మా, పార్టీ ప్రధాన కార్యదర్శి మెగుదాల లింగస్వామి గౌడ్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్,ఏర్పుల క్రాంతి కుమార్, కర్నాటి లింగయ్య, బొల్లురికృష్ణ , మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య. యువమోర్చా మండల అధ్యక్షులు కారింగ్ సాయి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బొక్కని లింగస్వామి, 156 బూత్అధ్యక్షులు.పందుల నరేష్ 159బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు తదితరులు .

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

## -గ్రామ శాఖ అధ్యక్షులు జాన్

**చేర్యాల,మే 8 అక్షిత ప్రతినిధి:**

జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల మండలం శభాష్ గూడెం గ్రామంలో జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల మండలం శభాష్ గూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భువనగిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చా చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు రాజుపేట జాన్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిజెపికి బీఆర్ఎస్ కు లేదు ఉపాధిహామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ఐదు గ్యారంటీలో నెరవేర్చడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండే ప్రభుత్వం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యమ సిద్దులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీశైలం, గాడి పెల్లి నరసింహులు, గజ్జి కనకయ్య, ఏదుల సత్తయ్య, శ్రీరాముల ఉప్పలయ్య, ఆకుల ఎల్లం, గంగిబాబు, మేకల రాజు, మడిపడిగే తిరుపతి, ప్రజ్ఞాపురం ఎల్లేష్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



**Format C-1**

(for Candidate to publish in News Papers, TV)

**Declaration about Criminal Cases:**

(As Per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs, Union of India &Anr.)

Name and address of Candidate: **VASKULA MATTAIAH**, HNO.4-153, Yadgaripally, Miryalaguda Rural, Nalgonda Dt. Telangana

Name of Political Party : **MARXIST COMMUNIST PARTY OF INDIA (UNITED)**
Name of Election : **GENERAL ELECTIONS TO LOK SABHA -2024**
Name of Constituency : **13- NALGONDA PARLIAMENTARY CONSTITUENCY**

I, **VASKULA MATTAIAH**, a candidate for the above-mentioned election, declare for Public information the following details about my Criminal antecedents:

**(A) Pending Criminal Cases:**

| SL No. | Name of Court | Case No. and Dated | Status of Cases | Section(s) of Acts Concerned and Brief Description Offences (s) |
|---|---|---|---|---|
| 1. | First Addl. Magistrate Court Miryalaguda | Cr.No.56/2024 Dt. 05.03.2024 | Pending | U/s 341, 506R/w 34 IPC |
| 2. | JFCM, NIDMANOOR | Cr.No.76/2017 Dt.28.08.2017 | Pending | U/s 341,188,143 R/w 149 IPC |

**B) Details about cases of conviction for criminal offences:**

| SL No. | Name of Court & Date(s) of Order(s) | Description of offences(s) & punishment imposed | Maximum punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/- VASKULA MATTAIAH**

**MARXIST COMMUNIST PARTY OF INDIA (UNITED), 13- NALGONDA PARLIAMENTARY CONSTITUENCY , TELANGANA STATE**




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రైతు బంధుపై రేవంత్ దొంగ నాటకాలు



వార్త 5లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 9 మే 2024 పేజీలు : 8


## ఎన్నికల విధులు జాగ్రత్తగా చేపట్టాలి ..ఆర్డీఓ శ్రీనివాస్ రావు




మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



పార్లమెంటు ఎన్నికల విధులలో పాల్గొనన్నున్న మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధి లోని పిఓలు, ఏపిఓ లకు కెవిఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మూడో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాల గూడ శాసనసభ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండలాధికారి జి.శ్రీనివాస్ రావు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ఎన్నికల విధులలో పాల్గొనన్నున్న సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి, ఇతర సూచనలు గురించి తెలియజే శారు. విధులను జాగ్రత్తగా నిర్వహిం చాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, ఆడవిదేవులపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, జవహర్ లాల్, సురేష్, ఎంఈఓ ఎం.బాలాజినా యక్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి.కోటయ్య ఇతర ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాయగిరిలో బిజెపి బహిరంగ సభను జయప్రదం చేయండి

వార్త 8లో



## సుధీర్ కుమార్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

వార్త 8లో

## వినూత్నంగా ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం గ్రామంలో స్థానిక చికెన్ సెంటర్ వద్ద చికెన్ కొడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం కోరినారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు రమేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ

వార్త 2లో

## ఓటు మన జన్మ హక్కు



వార్త 8లో

ఉద్యోగులు, సిబ్బంది తో ఓటరు అవగాహన ర్యాలీ. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



## మృతునికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

వార్త 8లో

# కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ

## ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం
## రైతులు అధైర్య పడొద్దు
## ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల అధైర్య పడవద్దని ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసాని ఇచ్చారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడారు.నిన్న మొన్న కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఇకపై రానున్న రోజుల్లో రైతుల పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుందని రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతులకు ఇచ్చిన హామీ రైతు భరోసా కింద 15000 ఇస్తామని అన్నారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే రైతులకు ఉపయోగపడే ఎన్నో బహుళార్థ సాధక ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని ఉచిత విద్యుత్ కరెంటు ఎన్నో సంక్షేమ పథకాలను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలుపరిచే బాధ్యత తీసుకొన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. రాజకీయపరంగా ఖమ్మం జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట అని మరో మారు నిరూపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం జరిగినది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు పిసిసి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాజి జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్లమల వేంకటేశ్వర్లు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి రాష్ట్ర ఓబీసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు రావూరి సైదుబాబు మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పోరిక లక్ష్మీ భాయి గుత్తా ద్రౌపది బాణోత్ వినోద మందపల్లి నాగమణి జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు కోటేరు నర్సిరెడ్డి మరియు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ఐదేండ్లు సేవలందిస్తా

## -ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఒక్క అవకాశం ఇవ్వండి ఐదేండ్లు సేవలందిస్తానని ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్ధి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.నిన్న ఖమ్మం నగరంలోని రాధాకృష్ణ నగర్ లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాందాస్ కృష్ణమూర్తి నివాసాంలో ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.ఈవిఎంలో 3 వ నెంబర్ లో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఉదయం వారి ఇంట అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భాలసాని లక్ష్మీ నారయణ మద్దినేని స్వర్ణకుమారి పాల్గోన్నారు.

# అద్దంకిని వెంటనే అరెస్టు చేయాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన లో భాగంగా మిర్యాలగూడలో బుధవారం నిర్వహించారు. శ్రీరామ మంది రం అయోధ్య రామలల్ల అక్షింతల పంపిణీ గురించి సిఎం రేవంత్ రెడ్డి, అద్దంకి దయాకర్ మొదలగు కాంగ్రెస్ నాయకులు శ్రీరామ మందిరం అక్షింతల వితరణ భారతమాతపై అనుచిత వ్యాఖ్యలు అవమానపరిచే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, అద్దంకి దయాకర్ ను వెంటనే అరెస్టు చేయాలని ఒన్ టౌన్ సిఐకి ఆర్డీవోఏఓ లక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ బస్టాండ్ ముందల నిర సన తెలిపారు. నల్గొండవిభాగ్ కార్యదర్శి గంజి సుధాకర్ మాట్లాడు తూ విదేశాలకు అమ్ముడువైన కాంగ్రెస్ పార్టీలో ఉండి రేవంత్ రెడ్డి భారతమాతను విమర్శించడం సరికాదన్నారు. అద్దంకి దయాకర్ విదేశీ మతాలకు అమ్ముడుపోయి హిందూ ధర్మాన్ని రాములవారిని సీతమ్మ వారిని అవమాన పరచడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడం కారణం చేత వారిపై సరియైన కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నవీన్ బజరంగ్దళ్ నగర ప్రముఖ తల్లం వెంకన్న నాంపల్లి రామ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, మహేందర్, సతీష్, హనుమంత్రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాంరెడ్డి, సత్యప్రసాద్, అభినవ్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈదురు గాలులకు తప్పిన ప్రమాదం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం, రాయినిపాలెం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి మహేందర్ ఇల్లు మంగళవారం రాత్రి ఈదురుగాలుల బీభత్సానికి గురై ఇంటి రేకుల పైకప్పు రాడ్లు , గుంజలతో సహా మొత్తం లేచి పక్కన గల సత్యనారాయణ ఇంటిపై పడ్డాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పినది. అంతేగాకుండా ఇంటి గోడలు, ఎలక్ట్రికల్ వైర్లు ఇంట్లో సామాన్లు, టీవీ, తదితర వస్తువులు ధ్వంసమయ్యాయి. మిర్యాలగూడ రాజస్వ మండలాధికారి జి.శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణలతో కలిసి ధ్వంసమైనా ఇండ్లని బుధవారం పరిశీలించారు. వారికి సహాయం అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.



# హస్తం గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

## వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.బుధ వారం రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముం దుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ నాయకులు,మైనారిటీ నాయకులు,మహిళల అధ్యక్షులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపీటీసీ యువ నేత కైరంకొండ వినోద్ కుమార్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

మాజీ ఎంపిటిసి యువనేత,ప్రముఖ విద్యావేత్త కైరంకొండ వినోద్ కుమార్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా బీర్ల ఐలయ్య ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యువ నేత మాజీ ఎంపీటీసీ ప్రముఖ విద్యావేత్త అయిన కైరంకొండ వినోద్ కుమార్ సీనియర్ నాయకులు అని, ఆయన పార్టీలో చేరడం వల్ల ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వినోద్ కుమార్ ను అభినందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడిని అయి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, పేదలు బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం చేసే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కైరం కొండ వినోద్ కుమార్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. సేవా కార్యక్రమాలలో ముందున్న యువనేత కైరం కొండ వినోద్ కుమార్. కైరంకొండ వినోద్ కుమార్ మొదటి నుంచి సేవా కార్యక్రమాలలో ముందున్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరిని ఆదుకొని సానిటైజర్లు నిత్యవసర వస్తువులు అందించారు. అదేవిధంగా యువతకు స్పోర్ట్స్ కిట్స్ విద్యార్థులకు నోట్ బుక్స్ నిరంతరం అందిస్తున్నారు. వివిధ రకాలసామాజిక సేవా కార్యక్రమాలు, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం, సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలు నిర్వహించడం కైరం కొండ వినోద్ కుమార్ ప్రత్యేకత. సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలు ఇతర రుగ్మతలను రూపుమాపేందుకు ఎప్పటికప్పుడు పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను కైరంకొండ వినోద్ కుమార్ నిర్వహిస్తున్నారు. వృద్ధులు పేదలు అణగారిన వర్గాలను ఆదుకోవడానికి ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సివిల్ ఇంజనీర్ లో డిప్లొమా కలిగిన విద్యావేత్త అయిన కైరంకొండ వినోద్ కుమార్ రాజకీయాలలో అంచలంచెలుగా ఎదుగుతూ యాదగిరిగుట్టలో ఎంపిటిసిగా విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎంపీటీసీగా తిరుగులేని విజయం అందుకున్నారు రాజకీయాల్లో ఆయన యాదగిరిగుట్టలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. బీసీ నేతగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కైరంకొండ వినోద్ కుమార్ కు యాదగిరిగుట్ట పట్టణంలోనే కాకుండా మండలంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి . బలమైన యువనేత బిసి సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు ఉన్న కైరం కొండ వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మునుముందు ఆయన మరిన్ని మంచి పదవులు అధిరోహించి ప్రజలకు సేవ అందించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల స్థానికంగా పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డమీది మాధవులు గౌడ్ సిలువేరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి



**మాడ్గులపల్లి, అక్షిత ప్రతినిధి:**

మే 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలలో మూడు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మరో ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించడం జరిగిందన్నారు.పార్లమెంటు ఎన్నికల అనంతరం మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతారన్నారు. ఈవిమ్ మిషన్ లో మూడవ గుర్తు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్,కట్టా శ్రీనివాస్ రెడ్డి, మంగ ఆంజనేయులు, మంగ శ్రీనివాస్, తంగేళ్ల సురేందర్ రెడ్డి, రాచూరి యాదగిరి, వల్లపుదాసు దేవయ్య, ,షేక్ రషీద్, షేక్ మగ్దుమ్, నూకపంగ లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడవటూరు ఎంపీటీసీ నీల శైలజ రమేష్...

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కోడవటూరు గ్రామం నుండి ఎంపీటీసీ నీల శైలజ రమేష్.. బుధవారం రోజు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు...కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది... అనంతరం ఎంపీటీసీ నీల శైలజ రమేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే సుపరిపాలన సాధ్యమని తెలంగాణలోని పల్లెలన్నీ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందుతాయని ఇందిరమ్మ కలలు నెరవేర్చాలంటే భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మా వంతు కృషిగా కొడవటూరు గ్రామం నుండి మెజార్టీ తీసుకువస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్ గంగం బుచ్చిరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి ,గంగరబోయిన మహేందర్, దిడిగే రమేష్ ,గుర్రం బాలరాజు మాసాపేట రవీందర్ రెడ్డి హరిక్రిష్ణ పాల్గొన్నారు...

# పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గారికి మద్దతుగా 113 డివిజన్ పటాన్ చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా



హాజరై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మధు ని గెలిపించే దిశగా అందరూ పనిచేయాలని కోరిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

# నిజానికి - అబద్దానికి మధ్య పోరులో నాదే విజయం



-రైతు బిడ్డ గెలుపు

బాధ్యత అందరిది

-కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి బూత్, ఆత్మీయ సమావేశాల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతుగా నిలవాలని ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి కల్లూరు పెనుబల్లి బోనకల్ నాగులవంచ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగిన బూత్ ఆత్మీయ సమావేశాల్లో నామ మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నిశ్చబ్ద విప్లవాన్ని ప్రజలు ఛేదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళ లాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి - అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు.తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు.రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్ లో ఖమ్మం గడ్డ కోసం పోరాడతానని చెప్పారు.కరోన సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకెంతో సేవ చేశానని కరోన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారిని కలిసి బతుకు భరోసా ఇవ్వడమే కాకుండా 5 జిల్లాల్లో పెద్ద ఎత్తున శానిటైజర్ మాస్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.పెద్ద ఎత్తున భోజనాలు పెట్టి పేదలను అదుకున్నామని చెప్పారు.తెలంగాణపై కుట్రలను తిప్పికొట్టాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలుండాలని అన్నారు. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రంగుల సినిమా చూపించి అధికా రంలోకి వచ్చిన ఈ 5 నెలల్లో కాంగ్రెస్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. ఇంత వరకు రైతు బంధు పూర్తిగా పడలేదని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ జేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు.కేసీఆర్ కావాలో కరవు తెచ్చిన కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జిల్లా భవిష్యత్ ను ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని అన్నారు.అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలన్నారు. తెలంగాణా జిల్లా ప్రయోజనాలు నెరవేరాల%శీ%టే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నర్మెట గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా బిటిలో రైతులను, అమాలి సంఘవారినీ కలుస్తూ రైతులకు త్వరలోనే రైతుబంధు, ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఓట్లలో రాష్ట్రంలో మార్పును ఎలా చేశామో ఎంపీ ఎలక్షన్ లో కూడా నీలం మధుకు ఓటు వేసి మార్పును తీసుకువస్తేనే ఈ రాష్ట్రం మరింత ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట కాంగ్రెస్




పార్టీ గ్రామ అధ్యక్షులు మోతకాని కనకయ్య, గంధ మల్ల యాదగిరి, చల్లారం రాజిరెడ్డి పుప్పల రాజు, దండ్ల పరశురాములు, చేర్యాల సాయికుమార్, బందారం నరసింహులు, కలకుంట్ల కనకయ్య, కట్ట శంకర్, దాండ్ల ముత్యం ,మల్లేశం,వేల్పుల పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగారెడ్డి జిల్లా దాసరి సంఘం అధ్యక్షుడు, సుల్తాన్ పూర్ ఉప సర్పంచ్ దాసరి గోపాల్

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన : కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి**

అమీన్ పూర్ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా దాసరి సంఘం అధ్యక్షుడు, సుల్తాన్ పూర్ ఉప సర్పంచ్ దాసరి గోపాల్ వారి బృందాలతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎన్నికల కోఆర్డినేటర్ బండి శ్యామ్ గౌడ్, అమీన్ పూర్ మండల అధ్యక్షుడు అశోక్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, సుదర్శన్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# నరేంద్ర మోది రుణం తీర్చుకోవాలి అంటే కమలన్ని గెలిపించాలి...

జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప ....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామం, పోచన్నపేట గ్రామాలలో ఉపాధి హామీ పని వద్ద గ్రామ ప్రజలను కలిసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప... మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు మరొకసారి ప్రధాని కావడానికి భువనగిరి పార్లమెంట్లో బూర నర్సయ్య గౌడ్ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. అలాగే పోచన్నపేట గ్రామంలోని మేస్త్రిల్ల సంఘం, విశ్వకర్మల సంఘంలో పెద్దలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మోడీ గారిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బెజడి సిద్దులు, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గద్దరాజు, బూత్ అధ్యక్షులు రవీంద్ర చారి,వెంకటేష్,శ్రీకాంత్,సాయి, భాస్కర రెడ్డి, మల్లేష్, సాంబయ్య , తమ్మడపల్లి.., పోచన్నపేట భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన బాధితులకు ఆర్థిక సాయం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో అకాల వర్షంతో నష్టపోయిన గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వల్లాల శ్రీనివాస్, పిట్టల నరసయ్య , కుటుంబాలకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ కమిటీ సభ్యులు తక్షణ సాయంగా ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితులు మా పరిస్థితిని చూసి మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన దాతలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గంగారబోయిన మహేందర్ వల్లాల సత్యనారాయణ బొమ్మ జనార్ధన్ నీల నవీన్ నిల కృష్ణ చింతల కరుణాకర్ మామిడాల నరసింహులు సోల బాలరాజు దుండ కేశవులు గంగరబోయిన ఐలయ్య బులగం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# రైతు బంధుపై రేవంత్ దొంగ నాటకాలు

## రైతు బంధు ని వేసినట్టు చేసి మళ్లీ ఆగేలా చేసిన రేవంత్

## రైతుల విషయంలో రాజీ లేదు ఓట్ల రాజకీయం మాకు అవసరంలేదు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

## రైతులకు ఇదే చివరి రైతు బంధు లా కానపడుతుంది





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రైతు బంధు పై రేవంత్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తన నియోజకవర్గం లోని ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన జగదీశ్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు.రైతు బంధు ని వేసినట్టు చేసి మళ్లీ ఆగేలా చేశారని, ఉద్దేశపూర్వకంగానే 9వ తేదీ వరకు వేస్తామని ప్రకటించి తిరిగి ఆపేలా చేశారని ఆరోపించారు.రైతుల విషయంలో రాజీ లేదు ఓట్ల రాజకీయం బిఆర్ఎస్ కు అవసరంలేదన్నారు. రైతుబంధు పంపిణీ విషయంలో ఎన్నికల కమీషన్ కి రాయండి తాము మద్దతిస్తామని గతంలోనే కేసీఆర్ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇంకా యాసంగి సాయం అందకముందే ఖరీఫ్ సీజన్ మొదలైందన్నారు.మరో 10 రోజుల్లో ప్రారంభం కానున్నఖరీఫ్ రైతు భరోసా పై రేవంత్ ప్రమాణం, స్పష్టమైన ప్రకటన చేయాలి అనీ డిమాండ్ చేశారు.ఇచ్చే ఉద్దేశంలేకనే కుంటి సాకులు చెబుతున్నారని,ఎన్నికల కమీషన్ దృష్టిలో పడాలనే రేవంత్ వ్యాఖ్యలు చేశారని అన్నారు.రేవంత్ ఇచ్చినట్టు ఈసీ ఆపినట్టుంది వ్యవహారం ఉందని,రైతు బంధు ను ఎప్పుడు తాము ఆపమనలేదని అన్నారు.రేవంత్ వ్యవహారం చూస్తే రైతు బంధు తో పాటు అనేక పథకాలు ఇక కొనసాగేలా కనిపించడం లేదన్నారు.రైతులకు ఇదే చివరి రైతు బంధు లా కనపడుతుంది అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోకేసీఆర్ కి మద్దతిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్లు అవుతుందన్నారు.గోదావరి జలాలు తమిళనాడుకు పంచె కుట్ర జరుగుతుందన్న జగదీష్ రెడ్డి,బీజేపీ గోదావరి జలాలు తమిళనాడు తరలింపు అంశానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది అన్నారు.

### అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

రాష్ట్రం లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను నష్టపరిహారం అని ఇవ్వాలని మాజీ మంత్రి, జగదీష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలాన్నారు.ఐకేపీల్లో ధాన్యం కొనుగోళ్ళు ఆలస్యం వల్లే అకాల వర్షాలకు నష్టం జరుగుతుంది అని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత కలెక్టర్లను ఆదేశించి అకాలంలో నష్టపోయిన మామిడి వరి రైతులను గుర్తించి, ఎన్నికలు ముగిసిన వెంటనే వారికి నష్టపరిహారం అందించేలా తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 17వ వార్డులో బిఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

నల్గొండ పార్లమెంట్ బిఅర్ ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కై 17 వ వార్డు అంబేద్కర్ నగర్, చింతల చెరువు నందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం లో భాగంగా సూర్యాపేట మున్సిపల్ పరిధి లోని 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ ఆధ్వర్యం లో సూర్యాపేట మున్సిపల్ పరిధి లోని 17 వ వార్డులో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మరియు వార్డు ఇంచార్జ్ లు గా వచ్చిన పార్టీ సీనియర్ నాయకులు, 17వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు కరెంటు ఇవ్వక, నీళ్లు ఇవ్వక, రైతు బందు, రైతు భీమా, ఇవ్వకుండా మోసం చేసి యువతకు మాయమాటలు చెప్పి స్క్యూటీ ఇస్తా అని, రూ,4000/- నిరుద్యోగ భృతి ఇస్తానని, ఐదు లక్షలతో లతో జాబ్ కార్డు ఇస్తానని మాయ మాటలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై, రాముడు, భీముడు అంటూ కబుర్లతో కాలం వెళ్ళదీస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీ లను ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్,డా. కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్ లు సుంకరి రమేష్,మడిపెల్లి విక్రమ్, కొండపల్లి సాగర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బండారు రాజా, సయ్యద్ సలీం,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,నల్లపాటి అప్పారావు, రంగినేని ఉపేందర్ రావు,బోలిశెట్టి మధు,సల్మా, కరుణశ్రీ, మహేశ్వరి ,చెనగాని అంజమ్మ,మద్దెల వీరాస్వామి గౌడ్, వెన్న శ్రీనివాస్ రెడ్డి, మరియు మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్ , టౌన్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రేగటి సైదులు, మామిడి శెట్టి అంజయ్య,పులిగుజ్జు సైదులు, బైరబోయిన జానయ్య,రావుల లింగయ్య, దాసరి వీరన్న,శివరాత్రి శంకర్,అల్వాల నరేష్,కల్పగిరి రవీందర్, అల్వాల వెంకటేష్, వల్దాసు దిలీపు, వేల్పుల జీవన్, జిల్ల వినీత్ ,బొజ్జ చంటి తదితర యువకులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల వద్ద ఇంటింటా ప్రచారం....

## ఓ బి సి మండల అధ్యక్షులు గుండు శ్రీనివాస్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామం, వి ఎస్ ఆర్ నగర్ లో ఉపాధి హామీ పని వద్ద కూలీలను కలిసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కట్కూరు గ్రామ బిజెపి శ్రేణులు... ఓబీసీ మండల అధ్యక్షులు గుండు శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల రామయ్య లు కోరారు. అనంతరం కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. గ్రామ ప్రజలను కలిసి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడానికి భువనగిరి పార్లమెంట్లో బూర నర్సయ్య గౌడ్ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలోని అమాలి మేస్త్రిర్ల సంఘం సభ్యులను కలిసి కమలం పువ్వు పై ఓటు వేయాలని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి తెలియపరచి, కమలం పువ్వు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వి ఎస్ ఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించాము. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని మోడీ గారిని ఆశీర్వదించాలని, బూర నర్సయ్య గౌడ్ ఎంపీ అభ్యర్థులు గెలిపించాలని, కట్కూరు గ్రామ, వి ఎస్ ఆర్ నగర్ లోని ప్రజలకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రచారం నిర్వహించారు. 107,108, బూత్ అధ్యక్షులు పల్లపు నరసయ్య, బుల్లి ఐలయ్య ,కార్యకర్తలు కోలా భాస్కర్, గుజ్జుల బాలకృష్ణ, మహంకాళి శివకుమార్, ప్రచారంలో పాల్గొన్నారు.ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల రామయ్య ఓబిసి మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ ( గుండు (శ్రీనివాస్) వారి ఆధ్వర్యంలో చేయడం జరిగినది.



## కాంగ్రెస్ అభ్యర్థి కావ్య గెలుపుకై ప్రచారం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాయపర్తి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియా కూటమి బలపరిచిన వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేసిన గ్యార%శీ%టీలు వివరిస్తూ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. మండలంలోని



పెర్కవేడు గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలోతోరూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు నాయకులు సుతారీ యాదగిరి, బండి కుమార్, బండపేపల్లి శ్రీనివాస్, కొంక కుమార్, భాషబోయిన కుమార్, దొనగాని నారాయణ, బండి చిన్న కుమార్, బండి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన, బీభత్సవం...దెబ్బతి ఇండ్లు, పంటలు నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం అందించాలి...







### రోడ్లపై కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు తెగిన వైర్లు...

### అంధకారంలో గ్రామాలు...

### రాత్రి వేళలో వాహనదారుల ఇబ్బందులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా వ్యాప్తంగా మంగళవారం రోజు సాయంత్రం జనగామ జిల్లా వ్యాప్తంగా, పలు మండలంలో కురిసిన వర్షానికి ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలకు, కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఐకెపి కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, ఇల్లు కూలిపోయిన వారికి వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలని ఈదురుగాలులకు రాలిపోయిన మామిడి తోటలకు ఎకరానికి 50 వేల పది హారం ఇవ్వాలని పలు పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

**రోడ్లపై కూలీల భారీ వృక్షాలు...**

మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి, ఈదురు గాలులకు, వర్షానికి ఈదురు గాలులకు పాత ఇల్లు, రేకుల షెడ్లు కూలి లేచిపోయాయి. బలమైన ఈదురుగాలులకు భారీ వృక్షాలు రోడ్లపై పడడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో కరెంటు స్తంభాలు విరిగి వైర్లు కట్టు కావడంతో గ్రామాలన్నీ అంధకారంలో ఉన్నాయి..?.

# ఈదురుగాలులు అకాల వర్షం వల్ల నష్టపోయిన వరి మామిడి రైతులను ఆదుకోవాలి

### మామిడి రైతులకు ఎకరానికి 1లక్ష రూపాయలు నష్టపరిహారం అందిచాలి

### వరి పొలానికి ఎకరాకు పాతిక వేలు అందించాలి

### ప్రభుత్వ యంత్రాంగం పంట నష్టాన్ని అంచనా వేయడానికి వెంటనే పర్యటన చేయాలి...

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వి రమణ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిన్నటి మంగళవారం రోజున కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే కదలాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వి రమణ డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో రాలిపోయిన మామిడి కాయలను, పడిపోయిన మామిడి చెట్లను పరిశీలించి మామిడి రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి మామిడికాయలు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల మామిడి చెట్లు మామిడికాయలు నేలరాలిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 10 లక్షల పైన పెట్టుబడి పెట్టి నష్టపోయారని అన్నారు. బలమైన ఈదుర గాలుల వల్ల అనేక చెట్లు నేలమట్టం అయ్యాయని చెప్పారు . తక్షణమే మావిడి తోట రైతులను ఆదుకోవడం కోసం ఎకరాకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, పడిపోయిన మామిడికాయలను ప్రభుత్వమే కొనాలని, ప్రభుత్వ యంత్రాంగం జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపరిహారాన్ని అందించడానికి పర్యటన చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఇండ్లపై ఉన్న రేకులు గాలికి ఎగిరిపోవడం ,పాత ఇండ్లు పోవడం వలన ఆస్తి నష్టం ఇంట్లో దాచుకున్న ఓట్లు బియ్యం తడిసి నష్టం జరిగిందని అన్నారు అనేక చోట్ల చెట్లు కూలి కరెంటు లైన్ స్తంభాలు



పడిపోయాయని , ఇండ్ల పైకప్పులు లేచిపోయి ఇంటిలో ఉన్న వంట సామాగ్రి బియ్యం బట్టలు పూర్తిగా తడిసి ముద్ద అయ్యయని అన్నారు. ఈదురుగాలుల వల్ల కరెంటు స్తంభాలు కూలి రాత్రంతా కరెంటు లేక బిక్కుబిక్కుమంటూ మేల్కొని ఉన్నారన్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల్లో పోసి ఉన్న ధాన్యం పూర్తిగా తడిచాయని తడిచిన ప్రతి గింజకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించిధన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సంచు విజేందర్ మాట్లాడుతూ ఈదురు గాలుల వల్ల రాలిన మామిడి కాయలను ప్రభుత్వం కొనుగోలు చేసి మామిడి రైతులను ఆదుకోవాలని వాడు కోరారు. ఇప్పటికైనా కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ , వ్యవసాయ అధికారులు కదిలి తడిసి నష్టపోయిన వరి ధాన్యం, రాలిపోయిన మామిడి కాయల పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. సిపిఎం రాష్ట్ర నాయకులు గబ్బెట రఘుపాల్, బుర్రి ప్రసాద్, సోమన్న, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - రాజన్నకు మాటిచ్చాం కిరణ్ అన్నని గెలిపిస్తాం

### - దామెర కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి ఎంపీ అభ్యర్థి చమల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం నాంపల్లి మండలం లోని దామెర లో గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు పై ఓటు వేసి చమల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతులకు రైతుబంధు కూడా రైతు ఖాతాలో జమ చేస్తుందని వచ్చే ఆగస్టులోగా పతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ బత్తుల వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు పోలగోని శ్రీనివాస్ 6వార్డు సభ్యులు పద్మ 9వ వార్డు సభ్యులు అంత రాజశేఖర్, గ్రామ ప్రధాన కార్యదర్శి పూదరి సైదులు ఉపాధ్యక్షులు లక్ష్మణ్ బచ్చునబోయిన రవి యూత్ నాయకులు మండల విజయ్ వల్లపు లింగస్వామి కోరే సత్తయ్య, పోలేని నరసింహ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలను చైతన్యపరిచేందుకే ర్యాలీల నిర్వహణ...

## ఓటు హక్కు నా జన్మ హక్కు....

## ఓటు ప్రజా యుద్ధం అనే నినాదంతో అవగాహన...

## ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన వాడవాడల సుమారు 200 మందితో విస్తృతంగా స్వీప్ ప్రచార కార్యక్రమాలు...భారీ ఎత్తున ప్ల కార్డ్స్ తో యువజన, మహిళ సంఘాలను పాల్గొనే లాగా చేస్తూ ఎన్నికల పర్వం... దేశానికే గర్వం... ఓటు హక్కు నా జన్మ హక్కు... ఓటు వజ్రాయుధం వంటి నినాదాలు చేస్తూ అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ర్యాలీలు నిర్వహణ...పార్లమెంట్ ఎన్నికలను పండుగ వాతావరణం కల్పిస్తూ ప్రతి ఒక్క ఓటరు తో మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంపై చైతన్యం కల్పించడం మంచి సంప్రదాయం... ఇదొక శుభ పరిణామం...ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఓటరు సామాజిక బాధ్యత...ఓటు హక్కు వినియోగించుకోవడం, వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్క ఓటరు సామాజక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మే 13వ తేదీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ను పురస్కరించుకొని ఓటు హక్కు వినియోగం పై అవగాహన పెంపొందించేందుకు, ఓటింగ్ నమోదు శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్




మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటింగ్ శాతం అత్యధికంగా నమోదయ్యేందుకు మే 13వ తేదీన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్న దృశ్య ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోను లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎపిక్ కార్డు నెంబర్ ను యాప్ లో నమోదు చేస్తే ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కు ప్రాంతం, పోలింగ్ కేంద్రం వివరాలు తెలియ జేస్తుందన్నారు. ఇదే రీతిలో ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేస్తున్నందున ఓటరు పేరుతో సహా ఆయా ప్రాంతం, పోలింగ్ కేంద్రం వంటి వివరాలు పరిశీలించుకొని ఓటు హక్కు వినియోగిం చుకోవాలన్నారు. మహిళా సంఘాలు ఓటింగ్ శాతం 100% నమోదు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకుంటూ ఓటు హక్కు వినియోగిం చుకునేలా తోటి ఓటర్లను ప్రోత్సహించాలని ఎటువంటి ప్రలోభావాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగిం చుకునేలా మహిళలు బాధ్యత తీసుకోవాల న్నారు. అనంతరం పోలింగ్ విధానం పోలింగ్ సమయం నిర్వహించే తేదీలు తెలియజేశారు. ఈ స్వీప్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జడ్పీసీఈఓ అనిల్ కుమార్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# టీ హౌస్ ప్రారంభోత్సవం






**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండల కేంద్రంలో ఊటీ టీహౌస్ ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అనంతరం మండల కేంద్రంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఊటీ టీ హౌస్ నిర్వాహకుడు రమేష్ మాట్లాడుతూ టీ హౌస్ కొత్త బ్రాంచెస్ కావాలంటే మాడుగుల పల్లి మండల కేంద్రంలో ఉన్న బ్రాంచ్ని సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, జడ్పిటిసి పుల్లెంల సైదులు, డిసిసిబి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మంత్రాల వెంకట్ రెడ్డి, తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, ఊటీ టీ హౌస్ నిర్వాహకులు ఎల్జాల రమేష్ , నరేష్, నిరంజన్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ పట్టణంలో క్యమ మల్లేష్ గెలుపు కోరుతూ ఇంటింట ప్రచారం

**వలిగొండ అక్షిత ప్రతినిధి**

వలిగొండ మే 8 ఈరోజు ఉదయం వలిగొండ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ అప్రోజ్ గారి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని వలిగొండ మెయిన్ రోడ్ లో గల శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు వలిగొండ మెయిన్ రోడ్లో గల షాప్ ల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి పల్సం రమేష్ గౌడ్ మండల సీనియర్ నాయకులు ఐటపాముల సత్యనారాయణ కొండూరు వెంకటేశం గౌడ్ కళ్లెం మారయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతికుమార్ మండల యూత్ అధ్యక్షులు పల్సం రాజు గౌడ్ మండల్ ఉపాధ్యక్షులు పబ్బు స్వామి గౌడ్, ఈతాప నరసింహ కాసుల మధు యర శ్రీశైలం దొంతర బోయిన నరేష్ పోలేపాక బిక్షపతి పోలేపాక సత్యనారాయణ బల్గూరి నరేష్ రెడ్డిమోతె సాంబ ఎదురుకట్ల రాములు మునుకుంట్ల అశోక్ గౌడ్ మహమ్మద్ సలీం కొడే వెంకటేశం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేతి గుర్తుకు ఓటు వేసి రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

## కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు పేర్కొన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం పట్టణంలోని 12 వార్డులో కౌన్సిలర్లు గుండపునేని. నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను బ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి. రామారావు, డిసిసి ఉపాధ్యక్షులు పార. సీతయ్య, సీనియర్ నాయకులు మహబూబ్. జానీ, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం. యాదగిరి, గుండపునేని. నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు ముత్యాలు,కాటంరెడ్డి. ప్రసాద్ రెడ్డి, అంబటికర్ర. శ్రీను,చందా. నిర్మల,



నెమ్మది .దేవమని గుండు. అనురాధ, గుండెపంగు. రమేష్,క ుడుముల. లక్ష్మీనారాయణ, తాడేపల్లి గోవిందరావు కాంపాటి. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.........



# రాయగిరిలో బిజెపి బహిరంగ సభను జయప్రదం చేయండి

**కన్నెకంటి వెంకటేశ్వరాచారి పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరి సమీపంలో గురువారం ఉదయం జరగబోయే భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పాల్గొనుచున్నారు. కావున భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయలాని కోరారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కూనూరు సుధాకర్ నకిరేకంటి సుదర్శన్ చిన్నపాక స్వామి సుర్వి హరిబాబు గురుకు సైదులు బోడ యాదగిరి కర్నాటి నరేష్ నేత నూకల సైదులు ఈ పత్రికా సమావేశంలో పాల్గొన్నారు.

# సుధీర్ కుమార్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఒటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. మండలంలోని పెర్కవేడు గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరస్వామి నాయకులు చిన్నాల రాజబాబు బండి రాజబాబు భాష బోయిన సుధాకర్ పాషా కొమ్ము యాదగిరి వెంకన్న కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల ముద్దుబిడ్డ క్యామ మల్లేశంను అధిక మెజార్టీతో గెలిపిద్దాం

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

గొల్ల కురుమల ముద్దుబిడ్డ క్యామ మల్లేషను భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలనికురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలోమండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కుండా వెంకటేశం నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులునుగుర్తించి బోనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఆశీర్వదించిన కేసీఆర్ పిలుపు అందుకొని క్షేమ మల్లేశును భారీ మెజార్టీతో పార్లమెంటుకు పంపించే విధంగా మన గొల్ల కురుమలు ఏకమై బిసి వాదంతో నూటికి 90 శాతం ఉన్న వారంతా ఏకమై బీసీలను పార్లమెంట్కు పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రావుల ఐలయ్య,శ్రీనివాస్,మునుగోడు నియోజక వర్గ ఇంఛార్జి మందుల సత్యం,దెందే భిక్షం,బండారి మహేష్, స్వామి, మేడిపల్లి, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# ఓటు మన జన్మ హక్కు

## ఉద్యోగులు, సిబ్బంది తో ఓటరు అవగాహన ర్యాలీ. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ సారథ్యంలో స్థానిక ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీని యస్.పి. రాహుల్ హెగ్డే , ఇండియన్ ఎక్స్ ప్రెస్ ప్రతినిధులు మూర్తి, శేషు, అంబాసిడర్ దుచ్చర్ల సత్యనారాయణ లతో కలసి కలెక్టర్ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు మన జన్మ హక్కు అని , ముఖ్యంగా ఓటు హక్కు ఉన్న యువత తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే ఓటు ఆవశ్యకత పై ఇరుగు, పొరుగు వాళ్ళ కు అవగాహన కల్పించి ఓటు సద్వినియోగం చేసుకునేలా యువత కృషి చేయాలని సూచించారు. ఓటరు చైతన్యం పరిచేందుకు అవగాహన ర్యాలీలు తేదీ 9.5.2024 న కోదాడ, 10 న హుజూర్ నగర్, 11 న తుంగతుర్తి నియోజక వర్గాలలో బైక్ ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. సూర్యాపేట లో ఈ రోజు చేపట్టిన ర్యాలీ ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రారంభమైన పాత బస్టాండ్, పి.ఎస్.ఆర్ సెంటర్, వాణిజ్య భవన్, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ చేసుకుంది. తదుపరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, బైక్ ర్యాలీలో ఎక్కువగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనడం పై అందరిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. యస్పి రాహుల్ హేగ్డే మాట్లాడుతూఓటరుకు, ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి అత్యంత రక్షణ, భద్రత కల్పిస్తున్నాం. ప్రతిఒక్కరూ వారి ఓటు హక్కుని సద్వినియోగం చేసుకుని ఎన్నికల రోజు ఓటు వెయ్యాలి అని ఎస్పి విజ్ఞప్తి చేశారు. సెలవు దినం అని ఓటును అశ్రద్ధ చేయవొద్దు అని కోరినారు. ఆనంతరం ర్యాలీ లో ఉత్సహంగ పాల్గొన్న శాఖలలో మొదటి స్థానంలో విద్యాశాఖ అలాగే రెండో స్థానంలో డి.ఆర్.డి.ఏ , మూడో స్థానంలో మెప్మా,మున్సిపల్ శాఖలకు మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్విప్ నోడల్ ఆధికారి ఆశోక్ ,జెడ్.పి సి.ఈ. ఓ అప్పారావు, డి అర్ డి ఓ పి.డి.మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, ఏఎస్పీ నాగేశ్వర రావు, ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా, సి.పి.ఓ ఎల్. కిషన్, ఆర్.డి.ఓ వేణు మదవ్, తహసీల్దార్ శ్యామసుందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ కొటాచలం, డిఎస్ఓ మోహన్ బాబు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతునికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బంధన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెవ్వ సంపత్ గుండెపోటుతో మృతి చెందగా బుధవారం రోజు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంపత్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, నాగపూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి:**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మనుమరాలు గబ్బెట పన్ని ప్రథమ పుట్టినరోజు వేడుకలకు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఉల్లెంగల యాదగిరి,మచ్చ నిలయ్య, లేతఆకుల యాదవ రెడ్డి, మల్యాల నర్సింహమూర్తి ,కోతి కళ్యాణ్, ఎల్లారెడ్డి, చిర్ర శ్రీధర్, చెడుపాక యాకయ్య, చిర్ర రామ్మూర్తి,సత్తూరి నాగరాజు, కందుకూరి రవి, జలగం యాకయ్య, దేదవత్ రామ , గాడి పెల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

